# ద్వేషాలు పెంచే రాజకీయాలు తగవు

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



2లో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 05, జనవరి 2023 16 పేజీలు


# పోలేపల్లి రైతుల పోరుబాట

ప్రతి కుటుంబానికి పదెకరాలకు పైగానే పాగోట్టుకున్నాం

దానం ఇచ్చిన భూములు దగా కోరుల పాలవుతున్నాయ్

కళ్ళ ముందే అమ్మేసుకుంటుంటే కడుపు తరుక్కుపోతుంది

మా గోడుకు మీరు గొంతుకవ్వాలి

వైఎస్ షర్మిలకు పోలేపల్లి రైతుల వేడుకోలు

షర్మిల ప్రమాణంతో రైతుల్లో చిగురించిన ఆశలు

రాజధాని బాటపట్టనున్న బాధిత రైతులు

**మా భూములు లాక్కొని మందికి పందారం చేస్తున్నారు**

వివరాలు 2 లో..





ఈ మట్టి సాక్షిగా చెబుతున్నాను...
ఈ రోజు నుండి షర్మిల ఈ గడ్డ బిడ్డ..
మీ పక్షాన నిలబడుతుంది... కలబడుతుంది.. అంటూ వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రజల సమక్షంలో చేసిన ప్రమాణం పోలేపల్లి రైతుల పాలిట వరంగా మారింది. సాగర్ కాలువ పేరుతో 600 ఎకరాల భూములు కోల్పోగా ఇప్పుడే అవే భూములు ప్రైవేట్ వ్యక్తుల పాలవుతుంటే కడుపు తరుక్కుపోయిన బాధిత రైతులకు షర్మిల చేసిన ప్రమాణం ఇప్పుడు పూర్తి భరోసానిస్తోంది. ప్రభుత్వానికి తామిచ్చిన భూములు దగాకోరుల పాలవుతున్నా ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు పట్టించుకోకపోవడంపై రైతులు ఆవేదనతో రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే షర్మిల ఆరంగేట్రం రైతుల్లో ఆశలను చిగురింపచేయగా తమ గోడంతా వెళ్ళబోసుకునేందుకు బాధిత రైతులు రాజధాని బాటపట్టారు. ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

# ఎత్తుగడ ఎవరిది?

అసైన్డ్ భూమిని వైఎస్ఆర్‌టిపికి అంటగట్టిందెవరు?

క్యాంపు కార్యాలయ భూమిలో దళిత రైతుల పట్టాలు

తెలియక చిక్కుల్లో పడ్డ వైఎస్ఆర్‌టిపి నేతలు

పాలేరులో షర్మిలమ్మను టార్గెట్ చేసేలా వ్యూహాలు?

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** పాలేరు గడ్డను పదిలపరచుకునే క్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ తొలి అడుగులోనే తడబడింది. క్యాంపు కార్యాలయ స్థలం ఎంపికలో తెర వెనుక శక్తులను పసిగట్టలేకపోయింది. కొనుగోలు చేసిన భూమిలో కొర్రీలను చూసుకోకుండా ప్రత్యర్థుల విమర్శలకు తనకు తానై అవకాశమిచ్చినట్టైంది. రాజకీయ ఎత్తుగడలో భాగంగానే ఈ భూమి అంటగట్టారా అన్న ప్రశ్నలకూ తెరలేచింది.



2లో...

ఖమ్మం రూరల్ మండలంలోని పోలేపల్లి వద్ద వైఎస్ఆర్‌టిపి కొనుగోలు చేసిన 2700 గజాల భూమి పూర్వపరాలను పరిశీలిస్తే రాజీవ్ స్వగృహ నిర్మాణంతో భూములు కోల్పోయినందుకు గాను పోలేపల్లి వద్ద ప్రభుత్వమే భూమి కేటాయించిందన్నది అమ్మకందారుల వద్ద ఉన్న దస్తావేజులను బట్టి తెలుస్తోంది. అయితే అదే భూమికి గతంలో దళిత కుటుంబాలకు గాను ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలు సైతం ఉన్నాయి. దీంతో అసైన్డ్ భూమిగా ఇప్పటికే రికార్డుల్లో చూపుతున్న ఈ భూమి ఇంతకు దళితులదా, ప్రభుత్వానిదా లేక ప్రైవేట్ వ్యక్తులదా అన్నది తేలాల్సి ఉంది. ఈ భూమి కేటాయింపు కూడా పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా జరగగా బాధితులెవరైనా న్యాయస్థానాలను ఆశ్రయిస్తే ప్రభుత్వంతో సహా అందరూ చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. రాజీవ్ స్వగృహ నిర్మాణ ప్రదేశంలో

# కార్యదర్శిపై గిరిజన సంఘాల కన్నెర్ర



చట్టాలు నిర్వీర్యం చేస్తున్న అధికారిపై విచారణ జరిపించాలి

పేదోడుకో చట్టం.. ధనికుడుకో న్యాయమా ?

ఆక్రమణలు జరిగినట్లు తెలిస్తే వాటిని ఆదివాసీలే ఆక్రమించుకోండి : కార్యదర్శి

సి.ఐ జోక్యంతో శాంతించిన గిరిజన సంఘాలు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరు నిత్యం విమర్శలకు తావిస్తుంది. ఇటీవల వరదల సమయంలో ముంపునకు గురైన అనేక గిరిజన కుటుంబాలు ఇంటి స్థలం కోసం పోరుబాట పట్టిన సంఘటన తెలిసిందే. భద్రాచలంలోని ఆదర్శనగర్ కాలనీలో గ్రామపంచాయతీ డంప్‌యార్డ్ కోసం ఏర్పాటు చేసిన ప్రదేశంలో ఇండ్ల స్థలాలు ఇప్పించాలని సుమారు 100 గిరిజన కుటుంబాలు 2 నెలల నుండి పోరాటం చేస్తున్నాయి. బుధవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఊకే శంకర్, జిల్లా అధ్యక్షుడు వాగెబోయిన చంద్రయ్య, విద్యార్థి సంఘం 2లో...

# ఇక తెగదెంపులే

బీఆర్ఎస్ పొంగులేటి నడుమ పెరిగిన దూరం

శ్రీనివాసరెడ్డి సెక్యూరిటీ కుదింపు

**మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకునే విధంగా పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గత నాలుగేళ్ళుగా పొంగులేటి పట్ల పొమ్మన లేక పొగబెట్టినట్లుగా వ్యవహరిస్తున్న అధిష్టానం బుధవారం మరో అడుగు ముందుకేసింది. శ్రీనివాసరెడ్డి సెక్యూరిటీని కుదిస్తూ మరింత పొగబెట్టింది.**



**ఖమ్మం, ప్రభాతవార్త** గత ఎన్నికల్లో సిట్టింగ్ సీటు వదులుకోవాల్సి వచ్చినా... నాలుగేళ్ళుగా పార్టీలో పెద్దగా ప్రాముఖ్యతను ఇవ్వకపోయినా పొంగులేటి ఆ పార్టీలోనే పయనం సాగిస్తూ వస్తున్నారు. అధిష్టానంపై తనకున్న నమ్మకాన్ని క్యాడర్ వద్ద వ్యక్తం చేస్తూ వస్తున్నప్పటికీ అటు నుండి మాత్రం సానుకూల స్పందన రాలేదు. దీంతో పొంగులేటి పార్టీ వీడతారని గత కొంత కాలంగా 2 లో..

# పోలేపల్లి రైతుల పోరుబాట

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్ఎస్పి కాలువల నిర్మాణంలో భాగంగా ఖమ్మం రూరల్ మండలంలోని పోలేపల్లి రైతులు 600 ఎకరాల భూములను కోల్పోయారు. అయితే ప్రజలందరి మేలు కోరి తమ పెద్దలు ఇచ్చిన భూముల్లో ఇప్పుడు సాగర్ జలాలు పారుతుండటం సంతోషించదగ్గ పరిణామమే అయినా మిగిలిన భూముల విషయమై ఏళ్ళ తరబడి బాధిత రైతులు కాళ్ళరిగేలా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. సాగర్ కాలువకు పోను తాము త్యాగం చేసిన భూముల్లో ప్రస్తుతం ప్రైవేట్ వెంచర్లు వెలిసే వరకు రావడంతో సర్కార్ తీరుపై వారు రగిలిపోతున్నారు. ఎన్ఎస్పి పేరుతో తమ వద్ద తీసుకున్న భూముల్లో రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప,టిఎన్జివోస్ కాలనీ వంటి ప్రజాప్రయోజనాలకు సంబంధించినవే కాకుండా చివరకు ప్రైవేట్ వ్యక్తులు కూడా అడ్డ దారిలో ఆ భూములను కొట్టేసి అమ్మకానికి పెడుతుండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.

హౌజింగ్ బోర్డుతో పాటు గురు దక్షిణ ఫౌండేషన్ వంటి పలు ప్రైవేట్ సేవా సంస్థలకు కూడా ఈ భూములనే కేటాయిస్తూ వస్తున్నారు. చివరకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం వేలానికి పెట్టిన భూమి కూడా గతంలో వారు ప్రభుత్వానికి ఇచ్చిందే కావడం గమనార్హం. ముఖ్యంగా రాజీవ్ స్వగృహ కూడా గతంలో తాము త్యాగం చేసిన భూముల్లోనే నిర్మాణం జరగగా ఒకరిద్దరు వ్యక్తులకు మాత్రం భూమి క్రింద భూమిని పరిహారంగా ఇవ్వడం, అట్టి భూమిని ప్రస్తుతం వైఎస్ఆర్ టిపి కొనుగోలు చేయడంతో రైతుల్లో కదలిక వచ్చింది. గ్రానైట్ క్వారీల పేరుతో కొందరు భూములను కబ్జా చేస్తుండగా, కొందరు రియల్టర్లు కూడా ఈ భూములను దొడ్డిదారిన అమ్మేసుకుంటుండటంతో చాలా కాలంగా తీవ్ర ఆవేదనతో ఉన్న రైతాంగానికి ఇప్పుడు షర్మిల ఆశా దీపంగా కనిపిస్తున్నారు.

పాలేరులో పోటీ చేయడానికి నిర్ణయించుకున్న షర్మిల క్యాంపు కార్యాలయానికి తమ ప్రాంతంలోనే భూమి పూజ చేయడమే కాక పాలేరు ప్రజల గొంతుకనవుతానని మట్టి సాక్షిగా ప్రమాణం చేయడం బాధిత రైతులకు కొంత భరోసా ఇచ్చినట్లయింది. ఎన్ఎస్పికి పోను మిగిలిపోయిన భూములు ఆక్రమణలకు గురికాక ముందే తమ భూములు తమకు కేటాయించాలని చాలా కాలంగా అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న రైతాంగానికి ఇప్పుడు షర్మిల తమ గొంతుక అవుతారన్న భావనలో ఉన్నారు.ముఖ్యంగా షర్మిల తన క్యాంపు కార్యాలయానికి కొనుగోలు చేసిన భూమి పుట్టు పూర్వోత్తరాలు తెలిస్తే తమకు జరుగుతున్న అన్యాయం ఏమిటో తెలుస్తుందన్న భావనలో ఉన్న రైతులు ఆమెను కలిసి తమ గోడును వెళ్ళబోసుకోవడానికి సమాయత్తమవుతున్నారు. రాజీవ్ స్వగృహాలో మూడెకరాలు కోల్పోయారన్న నెపంతో ప్రభుత్వం ఒకరిద్దరికి విలువైన భూములను కేటాయించడంతో రైతుల్లో ఆశలు చిగురించడానికి ప్రధానం కారణంగా చెప్పవచ్చు. అయితే తమ వేదనను, డిమాండ్‌ను స్థానిక నేతలెవరూ పట్టించుకోకపోవడంతో షర్మిలమ్మను కలిసి తమ గోడును చెప్పుకుంటామని బాధిత పోలేపల్లి రైతులు 'ప్రభాతవార్త' కు తెలిపారు. తాము గతంలో ప్రభుత్వానికి ఇచ్చిన భూములు ఇప్పటికే కొంత భాగం ఖాళీగా ఉండటంతో ఆ భూములను తిరిగి తమకు కేటాయించాలని రైతులు కోరుతున్నారు. అప్పట్లో ఎకరాకు ప్రభుత్వం నుండి 6 వందలు తీసుకున్నామని ఇప్పుడు ఆరు లక్షలైనా చెల్లిస్తామని, అందుబాటులో ఉన్న భూములు కబ్జాల పాలు అవక ముందే తమకు కేటాయించాలని గత కొంత కాలంగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా విషయం విధితమే.

తమ భూములను తిరిగి సాగులోకి తెచ్చుకునే విధంగా ఏకమవుతున్న రైతాంగం ఈ విషయంలో ప్రధాన పార్టీల నేతలందరినీ మరోసారి కలవడం ద్వారా ఎన్నికల వేళ వేడి పెంచాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగా తొలుత రాష్ట్రస్థాయిలో తమ గోడును తమ గొంతుకు ద్వారా షర్మిలమ్మ సర్కార్‌లో కదలిక తెస్తారన్న ఆశాభావం రైతుల్లో ఏర్పడింది.

# ఎత్తుగడ ఎవరిది?

(మొదటి పేజీ తరువాయి..)

మిద్దె గుట్టగా పిలవబడే ఓ మూడెకరాల బోడు ఉండగా అది పూర్తిగా రాళ్ళ గుట్టగా ఉండటంతో సంబంధిత రైతు ఆ భూమిని అమ్మేసుకున్నారు.ఇలా చేతులు మారుతూ ఈ భూమి సదరు రియల్టర్ చేతికి చేరగా ఆ తర్వాత కాలంలో స్వగృహ నిర్మాణాలకు ఆ భూమిని ఇవ్వాల్సి వచ్చింది. అయితే అప్పటికే ఎన్ఎస్పి కాలువ కోసం పోలేపల్లి రైతులు 600 ఎకరాల భూమిని కోల్పోగా అట్టి భూమిలోనే ఇప్పుడు రాజీవ్ స్వగృహ నిర్మాణాలు జరిగాయి. కాగా కేవలం ఒక వ్యక్తికి మాత్రమే రాజీవ్ స్వగృహ భూమిని సాకుగా చూపి పోలేపల్లి వద్ద విలువైన భూమిని కేటాయించడంపై అప్పట్లోనే తీవ్ర దుమారం రేగింది. భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం తప్ప ఎక్కడా భూమికి బదులు భూమి కేటాయించిన దాఖలాలు లేవు. అదే జరిగితే జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా వేలాది ఎకరాల భూములు కోల్పోతున్న రైతాంగానికి తిరిగి భూములు కేటాయించడం ఎక్కడా జరగలేదు. అయితే జిల్లా చరిత్రలో ఎక్కడా లేని నిబంధనలు రాజీవ్ స్వగృహాలో మూడెకరాలు కోల్పోయిన వారికి మాత్రమే అమలు కావడం, అది కూడా రాళ్ళ గుట్టకు పరిహారంగా విలువైన ప్రభుత్వ భూమిని కేటాయించడం అన్నీ పూర్తి విరుద్ధంగానే జరిగిపోయాయి. అయితే అంత వరకు కూడా పెద్దగా ఈ విషయం చర్చలోకి రానప్పటికీ ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పబడుతున్న ఈ భూమిలో దళితులకు పట్టాలు ఉండటం, ప్రస్తుతం ఆ భూమినే వైఎస్ఆర్ టిపి కొనుగోలు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దళితులకు కేటాయించిన భూములకు ప్రభుత్వమే పట్టాలివ్వగా తిరిగి ఆ భూమినే మరో వ్యక్తికి ఎలా కేటాయిం చారన్న ప్రశ్నకు అధికారుల నుండి కూడా సమాధానం లేకుండా పోయింది.

అయితే ఈ తెరచాటు వ్యవహారమంతా గతంలో జరిగిపోవడంతో ప్రస్తుత అధికారులెవరు ఈ విషయంపై పెద్దగా దృష్టి సారించలేదు. అదలా ఉండగా ఇన్నాళ్లు ఈ భూమిపై నోరు మెదపని నాయకులు సైతం వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు క్యాంపు కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన రోజు నుండే విమర్శల వర్షం కురిపించడం చూస్తుంటే వ్యూహం ప్రకారమే వైఎస్ఆర్ టిపికి ఈ భూమిని అంటగట్టారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఈ భూమి వ్యవహారం తేల్చాలంటూ కొందరు అధికార పార్టీ నేతలు రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెస్తున్న తీరు ఈ అనుమానాలకు బలాన్ని చేకూర్చుతోంది. ఏదేమైనప్పటికీ వైస్ షర్మిల పాలేరును ఎంచుకోవడం ప్రధాన పార్టీల నేతలకు మింగుడు పడని వ్యవహారంగా మారుతున్న వేళ కోరి కోరి ఇలా కొర్రీలు ఉన్న భూమిని కొనుగోలు చేయడం ద్వారా ఆ పార్టీ ఒకింత ఇరుకున పడినట్లయిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

# కార్యదర్శిపై గిరిజన సంఘాల కన్నెర్ర

(మొదటి పేజీ తరువాయి..)

సున్నం ప్రశాంత్, కొండ్రు నర్సింహారావు, శీలం దుర్గ, కొమరం మల్లు, సరియం శివ మొదలగు వారి ఆధ్వర్యంలో పోరాటం తీవ్రరూపం దాల్చి వందలాది మంది గిరిజనులు పంచాయతీ కేటాయించిన స్థలంలో ప్రవేశించి తాత్కాలిక నివాసాన్ని ఏర్పరుచుకోవడానికి ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సీ.ఐ నాగరాజురెడ్డి సంఘటన స్థలంకు చేరుకుని గిరిజన సంఘాల నాయకులతో చర్చించారు. ఎప్పటికి గిరిజన సంఘాలు శాంతించకపోవడంతో వారు కోరిక మేరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును సంఘటన ప్రదేశానికి పిలిపించి వారితో చర్చించడం జరిగింది.

### –కార్యదర్శిపై గిరిజన సంఘాలు కన్నెర్ర

గ్రామపంచాయతీ స్థలంలో ఆక్రమణలను తొలగించిన సందర్భంగా ఆదివాసీ సంఘాలతో చర్చిండానికి వచ్చిన కార్యదర్శిపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ఆకాశాన్ని తాకే స్థాయిలో బిల్డింగ్ నిర్మాణాలు చేపడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, దీని వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వరదలకు సర్వం కోల్పోయి తలదాచుకోవడానికి ఇంటి స్థలం కోసం గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగించడానికి మీకు మనసు ఎలాగ వస్తుందని, ప్రభుత్వ, పంచాయతీ స్థలాలను గిరిజనేతరులు ఆక్రమించుకుని పక్కా భవనాలు మూడు నుండి నాలుగు అంతస్తులు నిర్మిస్తుంటే కళ్ళుండి చూడలేని కబోద్దుల్లా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని దీని వెనుక జరుగుతున్న అవినీతి తంతు మాకు తెలియంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదోడికి ఓ చట్టం .. ధనికుడికి ఒక చట్టామా అని ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల నుండి భద్రాచలం పట్టణంలో సుమారు 1000కు పైగా జరుగుతున్న భవన నిర్మాణాలపై ఏమి చర్యలు తీసుకున్నారని, కార్పొరేట్ స్థాయి వ్యాపార బహుళ అంతస్థుల భవన నిర్మాణాలకు ఎవరు అనుమితి ఇచ్చారని ప్రశ్నించారు. ఈ భవన నిర్మాణాల వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారాయని .. దీని వెనక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకులు, అధికారులు అందరిపై విచారణ జరిపించాలని ఐటిడిఏ పీవోను కోరారు. డిప్యూటేషన్‌పై వచ్చిన కార్యదర్శి సుదీర్ఘ కాలం భద్రాచలంలో మేజర్ గ్రామపంచాయతీలో ఈవోగా పనిచేయడం వెనుక ఎవరెవరి ప్రోత్సహం ఉందో విచారించాలని పీవోకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలియజేశారు.

### –ఆక్రమణలు జరిగినట్లు తెలిస్తే ... వాటిని ఆదివాసీలే ఆక్రమించుకోండి .. కార్యదర్శి

ఆక్రమణలను తొలగించడానికి గిరిజన సంఘాల కోరిక మేరకు సంఘటన స్థలానికి వెళ్ళిన కార్యదర్శిని సంఘం నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని పక్కా భవనాలు కడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా, తలదాచుకోవడానికి గుడిసె వేసుకుంటున్న మాపై చర్యలా తీసుకుంటారా అని కార్యదర్శిని ప్రశ్నించగా ..

కార్యదర్శి మాట్లాడుతూ .. గిరిజనేతరులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని భవనాలు కడుతున్నారని, మీ దృష్టికి వస్తే అట్టి స్థలాలను ఆదివాసీలే ఆక్రమించుకుని సలహా ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటని భద్రాచలం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రశాంతంగా జీవిస్తున్న భద్రాచలంలో గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య వైరమ్యాలు సృష్టించే విధంగా ఉన్నాయని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

### –సీ.ఐ జోక్యంతో శాంతించిన గిరిజన సంఘాలు

ఒకానొక దశలో సహనం కోల్పోయి తీవ్ర ఉద్రిక్తతకు లోనవుతున్న గిరిజన సంఘాలు స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగరాజురెడ్డి జోక్యంతో శాంతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మీ సమస్యను ఐటిడిఏ పీవో దృష్టికి తీసుకెళ్ళి తద్వారా పరిష్కార దిశగా గిరిజన సంఘాలు పనిచేయాలని, ఆక్రమణలకు పూనుకుని శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరిజన సంఘాలు తమ సమస్యను గురువారం ఐటిడిఏ పీవో దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కారం దిశగా ఉద్యమ కార్యాచరణ రూపుదిద్దుకుంటామని, అప్పటి వరకు మేము తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నివాసాలను తొలగించవద్దని కార్యదర్శి హామీతో సంఘటన స్థలం నుండి వెనుతిరిగారు.

ఈ విషయమై స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును "ప్రభాతవార్త" వివరణ కోరగా గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ డంప్‌యార్డ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని గిరిజనులు ఇండ్ల కోసం ఆక్రమించడానికి ప్రయత్నించిన మాట వాస్తవమేనని, స్థానిక సీ.ఐ జోక్యంతో ఆ ప్రదేశం నుండి ఖాళీ చేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల ఆరోపణలపై వివరణ ఇస్తూ .. గిరిజనేతరులు ఆధీనంలో ఉన్న ప్రభుత్వ, పంచాయతీ స్థలాల సమాచారం లిఖిత పూర్వకంగా ఇస్తే వాటిపై చర్యలు తీసుకుంటామని, బహుళ అంతస్తుల నిర్మాణాలపై తాను ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, నోటీసులు జారీ చేసినా గృహనిర్మాణ యజమానులు పట్టించుకోవడం లేదని తెలియజేయడం హాస్యాస్పదం.

# ఇక తెగదెంపులే

(మొదటి పేజీ తరువాయి..)

విస్తృత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకల్లో పొంగులేటి చేసిన వ్యాఖ్యలు మరింత బలాన్ని చేకూర్చాయి. ఒక రకంగా పార్టీని వీడటానికి సిద్ధమైన తర్వాతనే రానున్న ఎన్నికల్లో తనతో పాటు తన అనుచరులంతా పోటీ చేస్తారని ప్రకటించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ అధిష్టానం కూడా ఒకింత దూకుడుగానే వ్యవహరించింది. పొంగులేటి సెక్యూరిటీని కుదిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఆయన ఆ పార్టీతో తెగదెంపులు చేసుకోవడం దాదాపుగా ఖరారైనట్లు చెప్పవచ్చు.

# ద్వేషాలు పెంచే రాజకీయాలు తగవు

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**ఖమ్మం, ప్రభాతవార్త**

అధికారం పదవి వస్తాయి.. పోతాయి.. కానీ మనుషుల మధ్య ద్వేషాలను పెంచే రాజకీయాలను మాత్రం ఎవరూ ఆశ్రయించవద్దని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో లేక ఇతర పేర్లతో హడావుడి చేసిన మిత్రులందరూ తనకు గౌవరనీయులే అన్నారు. ఒకప్పుడు తాము వారికి సహకరించిన వాళ్లమేనని చెప్పారు. కొన్ని తాత్కాలిక ప్రయోజనాలను ఆశించి.. ఖమ్మం సంస్కృతి, ఇక్కడున్న విలువలను కలుషితం చేసే నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. స్థానిక సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. అభివృద్ధి, భవిష్యత్తు దృష్ట్యా బీజేపీ ఎదుగుదల నష్టదాయకం అన్నారు. రాష్ట్రంలో ముస్లింలు ఎక్కువగా ఉన్న సమాజం మనదని, అటువంటి చోట బీజేపీ పెరిగితే ఘర్షణ తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి అటువంటి ధోరణులను ఎవరూ అనుమతించకూడదని తన అభిప్రాయంగా చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల తర్వాత ధోరణులు, వార్తలను చూస్తుంటే తన అభిప్రాయం పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో హడావుడి చేసిన మిత్రులందరూ తనకు గౌరవనీయులేనని అన్నారు. ఒకప్పుడు వారికి తాము సహకిరించిన వాళ్లమేనని తెలిపారు. కానీ వారు బీజేపీ, కాంగ్రెస్‌లకు పోతున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. ఈ చర్చ చూసినప్పుడు మిత్రులకు, ప్రజానీకానికి ఓ అప్పీల్ చేయదల్చా నన్నారు. కొన్ని తాత్కాలిక ప్రయోజనాలు ఆశించి ఖమ్మం సంస్కృతిని, ఇక్కడున్న విలువలను కలుషితం చేసే నిర్ణయాలు మాత్రం తీసుకోవ ద్దన్నారు. అధికారం, పదవి వస్తాయి.. పోతాయి కానీ మనుషుల మధ్య ద్వేషాలను పెంచే రాజకీయాలను మాత్రం ఎవరూ ఆశ్రయించవద్దని కోరారు. ఆ రకంగా చేయడం వల్ల తాత్కాలికంగా ప్రయోజనం ఉంటుందని ఆశించి నా.. భావించినా.. అంచనా వేసినా.. దీర్ఘకాలంలో అది తప్పు అవుతుం దని, నష్టం జరుగుతుందని మాత్రం విజ్ఞప్తి చేయదలిచానని తెలిపారు.

జిల్లాలో పారిశ్రామికంగా వ్యవసాయపరంగా మరింతగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్లు, డివైడర్లు అభివృద్ధిలో భాగమైనా వాటితోనే సరిపోదన్నారు. ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. లక్ష్యం మేరకు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో దళితులు, గిరిజనులు అత్యధికంగా ఉన్నారని తెలిపారు. అటువంటి ఈ జిల్లాలో నియోజకవర్గానికి 500 దళిత బంధు యూనిట్లు సరిపోవన్నారు. పోడు పట్టాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలు చాలా లోపాలున్నాయని తెలిపారు. 36 ఏండ్లుగా స్థానికంగా నివాసం ఉంటేనే పట్టాలిస్తామనడంలో అర్థం లేదన్నారు. టీఆర్ఎస్‌తో స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగిస్తూనే. .జిల్లా అభివృద్ధికి సూచనలు చేయాలని పార్టీ జిల్లా కమిటీకి సూచిస్తున్నట్లు చెప్పారు. తప్పుడు రాజకీయాలు జిల్లా అభివృద్ధికి, భవిష్యత్‌కు మంచిది కాదన్నారు.అందుకే తప్పుడు రాజకీయాలవైపు వెళ్లొద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ పునరుత్తేజాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, వై విక్రమ్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, కల్యాణం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్‌కాలనీలో చోరీ

*పాల్వంచ క్రైం, జనవరి 4 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని శ్రీనగర్‌కాలనీలో మంగళవారం రాత్రి కిన్నెరసానిలో పోస్టుమాస్టర్‌గా పనిచేస్తున్న సయ్యద్ హైదర్ ఇంట్లో చోరీ జరిగింది. శనివారం హైదర్ తల్లి మరణించడంతో కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌కు వెళ్లాడు. వాళ్ల అబ్బాయి సయ్యద్ అతిక్ ఎగ్జామ్ ఉందని పాల్వంచ వచ్చి ఇంటి దగ్గరికి వచ్చే సరికి ఇంటి తాళాలు పగులగొటిటన కనిపించాయి. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పాల్వంచ పోలీస్ సిబ్బంది వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నారు. కనీస భద్రత లేని తాళాలు లేనటువంటి కబోర్డ్స్‌లో భద్రపర్చిన 35 గ్రాముల నక్లెస్, 5 గ్రాముల దిద్దులు, హజ్ యాత్ర కోసం భద్రపర్చిన రూ.18 వేలు నగదు, మరో రూ.45 వేలు నగదు చోరీ జరిగినట్లు బాధితుడు పోలీసలకు తెలిపాడు.



# ప్రజాదరణ తట్టుకోలేకనే చీకటి జీవో తీసుకొచ్చింది

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబునాయుడికి ప్రజల్లో ఆధరణ పెరుగుతున్నందునే వైకాపా ప్రభుత్వం జీర్ణించుకోలేక చీకటి జీవోను అమలు చేస్తుందని తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్ అన్నారు. బుధవారం తెదేపా పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు ముద్రగడ వంశీ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడారు. ఏపీలో ప్రతి పక్షాలను కట్టడిచేయాలనే దురుద్దేశంతోన జీవోలను తీసుకొచ్చి ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులకు గురిచేయాలిని చూస్తుందన్నారు. ఎన్ని జీవోలను తీసుకొచ్చిన



తెదేపా పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని, వైకాపాపై ఉన్న వ్యతిరేకతను పోగొట్టులేరన్నారు. తెలంగాణలోనూ తెదేపా పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు త్వరలోనే పూర్తిస్థాయిలో సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గం ఇంఛార్జ్ లేకపోవడంతో కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ నేపథ్యంలో సభ్యత్వాలు సైతం మరింత పెరిగే అవకాశం ఉంటుందని పార్టీ అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతుందని ముద్రగడ వంశీ అన్నారు. ఈ క్రమంలో స్పందించిన నాయకులు ఇల్లెందు నియోజకవర్గ సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకమిటీ సభ్యులు హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శివయ్య, మహబూబాబాద్ పార్లమెంటరీ కార్యదర్శి ప్రేమ్‌చంద్‌వ్యాస్, టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేశ్‌బాబు, మాజీ కౌన్సిలర్ పాలముల బాలకృష్ణ, బయ్యారం మండల పార్టీ అధ్యక్షులు కోటేశ్వర్‌రావు, టౌన్ అ్యక్షులుచంద్రయ్య, ఇల్లెందు మండల అధ్యక్షకార్యదర్శులు ఉపేందర్, క్లింట్‌రోచ్, అజ్మీర హరినాయక్, పెంట్యాల శ్రీను, శ్యామ్‌తివారీ, కారు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రునయనాలతో రామారావు అంత్యక్రియలు

*తల్లాడ జనవరి 4 - ప్రభాతవార్త:*

వండలంలోని అంజనాపురం మాజీ సర్పంచ్ గురిజాల రామారావు అంత్యక్రియలు బుధవారం ఉదయం అంజనాపురం ఆశ్రునయనాలతోన



మధ్య జరిగాయి. అనారోగ్యంతో చికితన్స పొందుతూ మంగళవారం ఖమ్మంలో మరణించగా బుధవారం ఆయన స్వగ్రామం అంజనాపురంలో అంత్యక్రియలునిర్వహించారు. బుధవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రామారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సమయంలో రామారావు భర్త కుసుమ కన్నీటిపర్యతమైంది. తన బదిలీ విషయంలో మీతో మాట్లాడానికి రామారావు వచ్చినప్పుడు పని త్వరగా అయ్యే విధంగా



ఆదేశాలు ఇచ్చిన తన బదిలీని తొందరగా అయ్యే విధంగా చేశారని, ఇప్పుడు తనను ఎవరూ ఆదుకుంటారని తుమ్మల చేయిపట్టుకొని బోరున విలపించింది. తాను కుటుంబానికి అండగా ఉంటానని గతంలో సాయం చేసినట్లుగా నే ఇబ్బందులు వస్తే సాయం చేస్తానని భోరసా ఇచ్చారు. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి ప్రభాకర్‌రావులు తుమ్మలతో అనేక విషయాలు గుర్తు చేసుకున్నారు., సర్పంచ్‌గా, ఎంపిటిసిగా రామారావు తమ దగ్గరకు అనేక సార్లు వచ్చి చెక్‌డ్యామ్‌లు , రహదారులు, మంచినీటి సమస్య, పాఠశాల భవనాలు వంటి సమస్యలను తమ దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేశాడని గుర్తు చేశారు. రామారావు మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు జక్కం పూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, అనుమోలు బుద్దిసాగర్, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, కొమ్మినేని వెంకటేశ్వరరావు, ముప్వా విజయబాబు, మట్టా




దయానంద్ , గణేషుల రవి, గోగుల వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యానారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, పినపాక మాజీ సర్పంచ్ గంధం వెంకటనారాయణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు డి.శ్రీనివాస్, జడ్‌పిటిసి దిరిశాల ప్రమీల, దాసూరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడ పర్యటనను జయప్రదం చేయండి

*పాల్వంచ, జనవరి 4 - ప్రభాతవార్త:*

రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు పాల్వంచలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంబించనున్నారని, వారి పర్యటనను జయప్రదం చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌లు అన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కిన్నెరసాని రోడ్‌లో రూ.5 కోట్లతో ఖనిజ వనరుల నిర్వహణ సంస్థ నిధులతో నిర్మించనున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డివైడర్, కల్వర్టుల పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. రూ.41 లక్షలతో బస్టాండ్ ఆధునీకరణ పనులను వారు ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాల్వ



ప్రకాశరావు, దాసరి నాగేశ్వరరావు, మల్లెల శ్రీరాంమూర్తి, పూసల విశ్వనాథం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## చెన్నారం సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావుకు మాతృవియోగం

*నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*



చెన్నారం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) చైర్మన్ వందనపు నాగేశ్వరరావు మాతృవియోగంకు గురైనారు. వందనపు బతుకమ్మ (70) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. బతుకమ్మకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే, నేలకొండపల్లి, నాచేపల్లి, రాజారామ్‌పేట, బోదులబండ, రాజేశ్వరపురం, రామచంద్రాపురం, మంద్రాజుపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, పగిడిపత్తి శ్రీను, అనంతు కాశయ్య, తన్నీరు కృష్ణమూర్తి, గూడవల్లి రామబ్రహ్మం , తోట వెంకటరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చా నర్సింహారావు, మందడపు మురళీకృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## సుబ్బారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




*కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో బుధవారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ప్రజా కళాకారుడు సుబ్బారావు వర్ధంతి సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల సహాయ కార్యదర్శి రాకేష్ మాట్లాడుతూ సుబ్బారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చల్ల రాజు, పగిడిపల్లి సర్వయ్య, సరికొండ కృష్ణ, శంకర్, రాకేష్, ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో యువకుడికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, జనవరి 4 - ప్రభాతవార్త:*

గంజాయి కేసులో యువకుడికి జైలుశిక్ష విధిస్తూ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎం.శ్యాంశ్రీ బుధవారం తీర్పు చెప్పారు. వివరాలిలా ఉనానయి.. 2020 సెప్టెంబర్ 4న అప్పటి భద్రాచలం టౌన్ ఎస్ఐ బి.వమేష్ బృందం వాహనాల చెకింగ్ చేస్తుండగా వారికి అందిన సమాచారం మేరకు ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద భద్రాచలం స్వీఫ్ట్ కారులో ఎంహెచ్ 31 ఈఏ 9057ను ఆపగా అనుమానాస్పదంగా ఉండగా, కారును వెతకగా 21.100 కేజీల గంజాయి లభ్యమైంది. వాటిని పంచనామా ద్వారా సీజ్ చేసి మహారాష్ట్రకు చెందిన అమరావతి జిల్లా సుల్తాన్‌పూర్‌కు చెందిన విలాస్ బర్కాజీ, నాగపూర్ జిల్లా శాంతినికేతన్ నగర్‌కు చెందని మిళిందు షిండేలను కోర్టులో హాజరు పర్చి రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తుతన అనంతరం భద్రాచలం టౌన్ ఇన్‌స్పెక్టర్ స్వామి చార్జిషీట్ దాఖలు చేశారు. ఐదుగురు సాక్షలు విచారణ అనంతరం 10 సంవత్సరాలు కఠినకాగార శిక్ష విధిస్తూ, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమ్మరి రామారావు వాదించారు. లైజన్ ఆఫీసర్లు హరిగోపాల్, భద్రాచలం టౌన్ ఏఎస్సై గంజి శశిధర్‌లు సహకరించారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలి

*మరిపెడ, జనవరి 04, ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని బిఎస్పీ జిల్లా కార్యదర్శి అయినాల పర్శురాములు అన్నారు. బుధవారం అబ్బాయిపాలెం గ్రామంలో భారత రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాపింగ్ చేయడం ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రజల గొంతుకై పోరాటాలు చేస్తున్న ఏకైక నాయకుడన్నారు.




## హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రేచర్ల రాజేష్ అనే వ్యక్తులపై పిడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ఉద్యోగుల సంక్షేమ సంఘం తరుపున నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ నియమావళి ప్రకరణలు అనే ఉద్దేశ్యంతో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, నిజానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఇతర మతాన్ని, సాంప్రదాయాన్ని పూజించండి .. ఇతర మతాలను గౌరవించండి అనే లిఖించారు కానీ .. దూషించమని చెప్పలేదని అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రేచర్ల రాజేష్ అనే వ్యక్తులపై పబ్లిక్ డిస్టబెన్స్ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు, సంబంధిత అధికారులను కోరారు.

## రామయ్య సేవలో రైల్వే సౌత్ సెంట్రల్ ఏజీఎం ఉదయ్‌కుమార్‌రెడ్డి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని బుధవారం రైల్వే సౌత్ సెంట్రల్ ఏజీఎం, ఐఆర్‌టీఎస్ ఉదయకుమార్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఉదయ్‌కుమార్‌రెడ్డి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో ఆలయ అధికారులు శాలువాతో సన్మానించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## రోటరి క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో రక్త దానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్పదానం మరొకటి లేదని ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనిట్ హెడ్ సిద్దార్ద్ మహంతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మొత్తం 150 మంది రక్త దానం చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు టీయస్ భాస్కర్‌రావు, రోటరీ క్లబ్ కార్యదర్శి టి.విజయ్‌కుమార్, టి.నిఖిల్, అమృతాసింధు, మార్దనా శ్రీను, చెంగాల్‌రావు, బాషా, మురళి, శ్రీనివాస్, నంతియ, వెల్లెస్, గాయత్రి, వినయ్, సుధాకర్‌రెడ్డి, వి.వి.యన్.ప్రసాద్, దుర్గాప్రసాద్, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## గోదావరి ముంపు బాధితుల పోరాటానికి ఐఎఫ్‌టియు మద్దతు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండలంలోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మణుగూరు కొత్తగూడెం – ప్రధాన రహదారి పక్కనే వరద బాధితులకు, ఇండ్లులేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసుకొని నిరసన ఆందోళన నిర్వహిస్తున్న ఇండ్లు లేని నిరుపేదల పోరాటానికి ఐఎఫ్‌టియు మణుగూరు ఏరియా కమిటీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్‌డి.నాసర్ పాషా మాట్లాడుతూ.. కని విని రీతిలో ఇటీవల గోదావరి భారీ ప్రళయం సృష్టించిందని అనేక గ్రామాలు జలమయం అయ్యాయని, అనేకమంది ప్రజలు నిరాశ్రయులు అయ్యారని, కట్టుబట్టలతో చెట్ల కింద పుట్ట కింద తల దాచుకున్నారని, ఆపన్న హస్తాల కోసం అన్నమోరామచంద్ర అంటూ అలమటించారని అన్నారు. ఈ నేపధ్యంలో గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపిస్తారని, వారికి పక్కా ఇల్లు మంజూరు చేస్తారని, భద్రాచలం వరద ప్రాంత పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. అట్టి హామీని అమలు చేయాలని, గిరిజన అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కూడా వాటిని దారి మళ్లించారని ఆ సొమ్ముతో గిరిజన పేద ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించాలని నిరాశ్రయులు ఆందోళనలు చేస్తున్నారని వీరికి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అండగా నిలబడిందని, ఐఎఫ్‌టియు కూడా తమ సంపూర్ణ మద్దతును ఈ సందర్భంగా ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హామీ ప్రకారం ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. వాళ్ల ఖర్చుల కోసం వ్యక్తిగతంగా రూ.5 వేలు ఆర్థిక సహాయం ఆయన ప్రకటించారు. నిరుపేదల పోరాటానికి దాతలు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, మణుగూరు ఏరియా అధ్యక్షులు ఏ మంగిలాల్ సామాజిక కార్యకర్త నల్లమోతు సురేష్, న్యూడెమోక్రసీ, పోరాట కమిటీ నాయకులు ముత్యాల సత్యనారాయణ, జక్కం కొండలరావు, బట్టు రవి, ఇర్ప మనోజ్, సున్నం భూలక్ష్మి, సుజాత, ఎట్టి లక్ష్మణ్, భద్రమ్మ, అనంతలక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకుడి జన్మదిన వేడుకలు

సారపాక ప్రభాతవార్త:

మండల పరిధిలోని సారపాకలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి ఓబిసి మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి ఓబిసి రాష్ట్ర నాయకుడు ఆలే నరేంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బీసీల కోసం నిరంతరం కష్టపడే నాయకుడు,, నిరంతరం బీసీల కోసం అహర్నిశలు కష్టపడే నాయకుడు ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలపడాలని బీసీలను ముందుకు తీసుకెళుతున్నటువంటి మహానేత అని కొనియాడారు. ఆయన ఇటువంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేశగాని శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బీజం శ్రీనివాసరెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్రప్రసాద్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు భూక్య బాలు నాయక్, ఓబిసి మండల అధ్యక్షులు వెలిశెట్టి రామారావు, బిజెపి మండల అధ్యక్షులు బీరకా సాయిశీను, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య వెంకట్ నాయక్, వెలిశెట్టి పిచ్చయ్య నాయుడు, బిజ్జం వెంకటరెడ్డి, రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తునికాకు బోనస్‌ను విడుదల చేయాలి

### -తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తునికాకు కార్మికులకు 2016 సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని సీపీయం అనుబంధం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో పెసా కమిటీ చైర్మన్ సున్నం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆ సంఘ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ .. ఆదివాసీలకు రెండవ పంటగా భావించే తునికాకు బోనస్‌ను 2016వ సంవత్సరం నుండి ప్రభుత్వం అందించట్లేదని, ప్రతి కుటుంబానికి రూ.10వేల నుండి రూ.50వేల వరకు ఆదాయం వచ్చే బోనస్‌ను అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. గతంలో రాష్ట్ర అటవీ శాఖ అధికారి సీసీ ఎఫ్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రవికుమార్ ఆధ్వర్యంలో తునికాకు కార్మికుల బోనస్ విషయంపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీసీఎఫ్ స్పందిస్తూ 2023 జనవరి, ఫిబ్రవరి నెలలో తునికాకు కార్మికులకు బోనస్ విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తుచేశారు. హామీ ప్రకారం బోనస్‌ను విడుదల చేయకపోతే డిఎఫ్‌వో కార్యాలయం ముందు ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా తరతరాలుగా ఆదివాసీలు సాగుచేసే భూములకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం చట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ టి.తిరుపతిరావు, జోగయ్య, సోంది రాజు, సోయం భూపతి, రవి, ధర్మయ్య, భద్రయ్య, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## కేజీబీవీ హస్టల్ విద్యార్థినిల సమస్యలు పరిష్కరించాలి -పీడీఎస్‌యూ

చర్ల, ప్రభాతవార్త :

పీడీఎస్‌యూ చర్ల మండలం కమిటీ బుధవారం కస్తూర్బాగాంధీ కేజీబీవీ హస్టల్‌ను సందర్శించారు. విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మునిగేల శివప్రశాంత్ మాట్లాడుతూ .. చర్లలో ఉన్న కస్తూర్బా గాంధీ కేజీబీవీ హస్టల్లో అనేక సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నప్పటికి సమస్యల్ని అధికారులు పట్టించుకోవడం లేదని, ఆహారం బాగోట్లేదని, విద్యార్థినులకు దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు ఇవ్వలేదని, ఇతర సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, జీసీడీవో అధికారిణి అనేక సార్లు సందర్శించినా సమస్యలు పరిష్కారం అవ్వట్లేదని అన్నారు. జిల్లాలోని




అన్ని కస్తూర్బా గాంధీ హస్టల్స్‌కు చెద్దర్లు వచ్చినప్పుడు చర్ల మండలంలో ఉన్న కేజీబీవీ హస్టల్‌కు ఎందుకు రాలేదని అధికారులను ప్రశ్నించారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యాల పాలై చదువులు దెబ్బతింటున్నాయని అన్నారు. ముఖ్యంగా హస్టల్‌లో దొంగలు పడుతున్నారని, ఇటువంటివి పునరావృతం కాకుండా పెద్ద ప్రహారీ గోడను నిర్మించాలని, పోలీసు అధికారులు ఆ దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. డీఈవో చొరవ తీసుకుని విద్యార్థుల సమస్యల దిశగా కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు మునస సతీష్, మండల నాయకురాలు మహేశ్వరి, సంధ్య, రవళి తదితరులు పాల్గొన్నారు.

# మెచ్చాకు పంచాయతీ కార్యదర్శుల వినతి





*దమ్మపేట, జనవరి 4 (ప్రభాతవార్త):* జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని మెచ్చా స్వగ్రామమైన తాటి సుబ్బన్నగూడెంలో మెచ్చాను కలుసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యను వివరించారు. కాగా వీటిపై స్పందించిన ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రితో ఈ విషయంపై మాట్లాడి కృషి చేస్తానని అన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని పలువురు అధికారులు ఎమ్మెల్యే మెచ్చాను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎటిఏ క్యాలెండర్ ఆవిష్కరణ

*అశ్వారావుపేట టౌన్, జనవరి 4 (ప్రభాతవార్త):* ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్‌టిఓ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సంఘ నాయకుల సమావేశంలో మండల అధ్యక్షులు కోర్స రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో 7ముంపు మండలాల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు రెండు జీతాలు జమ చేయడం జరిగిందని అందు వలన ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారు ముంపు మండలంలో పనిచేసిన ఉపాధ్యాయుల జీతాలను హోల్డ్ పెట్టారు. నెల జీతం రాదని తెలిసి ఉపాధ్యాయులు మనో వేదనకు గురి అవుతున్నారని కావున ప్రభుత్వం ఉపాధ్యాయుల దృష్ట్యా ఆలోచించి మొత్తం జీతం కాకుండా విడతల వారీగా రికవరి చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో సున్నం ప్రసాద్, రాజేష్, సీతారాములు, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను మృతికి సీపీఐ నివాళి

*చింతకాని, జనవరి 4, (ప్రభాతవార్త):* మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ నాయకులు 9వ వార్డు సభ్యురాలు ముల్లగిరి భాగ్యమ్మ భర్త ముల్లగిరి శ్రీను (50) గుండెపోటుతో మృతి చెందారు. శ్రీను మరణ వార్త తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, శ్రీను భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ... సీపీఐలో తుదిశ్వాస వరకు పనిచేసిన శ్రీను మరణం బాధాకరమన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే శ్రీను మరణం సీపీఐ నేరడ గ్రామ శాఖకు తీరని లోటన్నారు. శ్రీను భార్య



భాగ్యమ్మ సీపీఐ 9వ వార్డు సభ్యురాలిగా పనిచేస్తుందన్నారు. శ్రీను మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పగిళ్ళపల్లి యేసు, సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, సీపీఐ మండల దస్తగిరి గ్రామ సహాయ కార్యదర్శులు మట్టా రవి, కటిరాల మహేష్, గునుగుంట్ల వెంకన్న, గోగుల ఆదినారాయణ, అమడాల వెంకటేష్, గొర్రెముచ్చు ఆంథోనీ, గుత్తికొండ ముత్త య్య, వనం ప్రకాష్, వనం నాగయ్య, కోట హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు రైతులకు పరిహారంను అందజేసి ఆదుకోవాలి




*కామేపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త):* కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ప్రాజెక్టు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సీతారాం ప్రాజెక్టు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తహశీల్దార్ కోట కిరణ్‌కుమార్‌కు మెమోరండంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పతల వెంకన్న, రైతులు ఆంగోత్ బాలాజీ, దీవెల రంగయ్య, కొమ్మినేని భద్రయ్య, ఆర్జ్య, వీరయ్య, సైదులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లికుంటలో ఉచిత వైద్య కంటి శిబిరం

*మామునూర్ (ప్రభాతవార్త) జనవరి 4:* గ్రేటర్ వరంగల్ నగరంలోని 17 డివిజన్ లో ఉచిత వైద్య శిబిరం కు గద్దె బాబు ప్రారంభించారు. బొల్లికుంట గ్రామంలో డా. రాజిడిమదన్ మోహన్ రెడ్డి రత్నమాల ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినందున వారికి అభినందనలు తెలుపుతూ రాన్నున్న రోజుల్లో 17వ డివిజన్ పరిధిలో అన్ని గ్రామల్లో మరిన్ని సేవలు అందించాలని కోరారు. డాక్టర్ మదన్మోహన్ రెడ్డి ఎం. వివేక్ డా.తుమ్మ ప్రభాకర్‌రెడ్డి, మంజులరెడ్డి, ఒరుగల్లు హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వా హకుడు మచ్చిక రాజు గౌడ్ పాల్గొన్నారు.

## ఆర్థిక భరోసా భద్రత శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్‌తో సాధ్యం



*కామేపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త):* ఆర్థిక భరోసా భద్రత శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌తోనే సాధ్యం అవుతుందని కారేపల్లి సీఐ ఆరీఫ్ అలీఖాన్ అన్నారు.బుధవారం కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన గంపల గురవయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 6నెలల క్రితం 21000పాలసీ తీసుకున్నారు.ఇటీవల ఆ వ్యక్తి మృతి చెందడంతో నామిని అయినా అతని భార్య నాగమనికి రూ.3,70,500ల చెక్కును సీఐ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐ మాట్లాడుతూ కోవిడ్ వచ్చిన దగ్గర నుండి ఎప్పుడు ఏం జరుగుతుందో లైఫ్‌కు గ్యారెంటీ లేకుండా పోయిందని తెలిపారు.ప్రజలు తాము సంపాదించుకుంటునే అందులో కొంత మొత్తం పొదుపు చేయాలని అది జీవితానికి ఆర్థిక భద్రత ఇస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ కె.చిరంజీవి, ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ పిన్ని సురేష్, స్థానిక సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటీవ్‌లు రాంబాబు, నాగేశ్వరరావు, వెంకటకృష్ణ, గాంధీ పలువురు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.




## ఆకట్టుకున్న బోధన అభ్యసన సామగ్రి మేళ





*ఎర్రుపాలెం, జనవరి 4, (ప్రభాతవార్త):* మండల పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన బోధన అభ్యసన మేళ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ముఖ్య పరిశీలకునిగా వచ్చిన జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ..... గత సంవత్సరం ఆగస్టు 16 నుంచి తొలిమెట్టు కార్యక్రమం జిల్లాలో అమలౌతున్నట్లు తెలిపారు. దీనితో పాటుగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నార్నారు. నో కాస్ట్‌లో కాస్ట్ మెటీరియల్‌తో బోధన అభ్యసన సామాగ్రి మేళా ఏర్పాటు చేయటం అందులో మండలానికి చెందిన అందరు ఉపాధ్యాయులు పాల్గొని వారి అభ్యసన సామాగ్రిని ప్రదర్శించటం జరిగిందన్నారు. ఈ మేళాకు ప్రతి సబ్జెక్టులోనూ 2 అంశాలను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అదికారి బి మురళీమోహన్‌రావు, వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుస్తులు పంపిణీ

*ఎర్రుపాలెం,జనవరి 4, (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో ఉన్న సుదర్శన్ ఫౌండేషన్ చర్చి నందు పాస్టర్ జగదీష్ పాల్ ఆధ్వర్యంలో బుధవారం 65 మంది వృద్ధులకు దుస్తులు ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ వసంతరాయ్, మాజీ సొసైటీ అధ్యక్షులు యన్నం సత్యనారాయణరెడ్డి, రిటైర్డ్ ఏఎస్ఐ కోదండ రామారావుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదలకు బట్టలు అందజేయటం చాలా అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల శ్రీనివాసరావు, రాజశేఖర్‌రెడ్డి, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా పనిచేయండి

*కామేపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త):* బాధ్యతగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలవాలని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీఓ జీవీఎస్, ఏపీవో ఏ.శ్రీరాణి కోరారు.కామేపల్లి



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, హరితహారం మొక్కల సంరక్షణ తదితర అంశాలను సమావేశంలో సమీక్షించారు.సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.నర్సరీ పనులను వేగవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంటులు భాస్కర్, బావుసింగ్, సుప్రియ, పంచాయితీ కార్యదర్శులు హట్కర్ పార్వతి, విజయ, అనురాధ, రమేష్, అనిల్‌కుమార్, నెహ్రూ, రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు మాన్సింగ్, చంద్యా, కమల తదితరులు పాల్గొన్నారు.తొలుత ఎంపీడీవో కామేపల్లి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఏడు రకాల రిజిష్టర్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా రామదాసునాయక్,పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# చిరువ్యాపారులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం

<u>కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:</u> పేదలకు, చిరు వ్యాపారుల ఏ కష్టం వచ్చినా సీపీఐ అండగా ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణంలోని వివాదాస్పద కూరగాయల మార్కెట్ ప్రాంగణాన్ని బుధవారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషాతో కలిసి సందర్శించారు. వ్యాపారులను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపారులు ఎవరు మార్కెట్ అభివృద్ధిని అడ్డుకోబోరని, ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా, అర్ధరాత్రి వేళ కూల్చివేతలకు పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, వై.శ్రీనివాస్‌రెడ్డి, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కౌన్సిలర్ బోయిన విజయకుమార్, వ్యాపారులు లక్ష్మీ, నరసింహారావు, రెహమాన్, సజ్జు కుమార్‌లు పాల్గొన్నారు.



## తెలంగాణ పీసీసీ ఆధ్వర్యంలో శిక్షణా శిబిరం

<u>సుజాతనగర్, జనవరి 4 - ప్రభాతవార్త:</u>



హైదరాబాద్ బోయినపల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ఒక్కరోజు శిక్షణా తరగతి శిబిరంలో పీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సదస్సులో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కలు మాట్లాడుతూ... ధరణి, హాత్ సే హాత్ జోడో, అభియాన్, ఎన్నికల నిబంధనలు, ఇన్సూరెన్స్, మీడియా, సోషల్ మీడియా తదితర అంశ్యాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు మహేష్‌కుమార్ గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, జానారెడ్డి, షబ్బీర్ ఆలీ తదితరులు పాల్గొన్నారన్నారు.

## గణేష్ టెంపుల్‌కు కంప్యూటర్ వితరణ

<u>కొత్తగూడెం టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త:</u>




జిల్లా కేంద్రంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానానికి కరూర్ వైశ్యాబ్యాంక్ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో రూ. 50 వేలు విలువ చేసే కంప్యూటర్ సిస్టంను దేవస్థాన అవసరాల నిమిత్తం బహుకరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మణికంఠ కుమార్, సహాయ మేనేజర్ రవీందర్, ఈవో రజనీకుమారి పాల్గొన్నారు.

## టీవీపీఎస్ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి

<u>కొత్తగూడెం టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త:</u> టీవీపీఎస్ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 214 జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ ఆధ్వర్యంలో వీల్‌చైర్స్ పంపిణీ చేశారు. బస్టాండ్ సెంటర్‌లోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. రమణయ్య, కాడి నాగేశ్వరరావు, మేడి ప్రవీణ్, ఉపేంద్రమ్మ, అనూష, కోటేశ్వరరావు, రమాదేవి, ఆల్తాఫ్, సుధాకర్, శ్రీను, దుర్గారావు, బాబురావు, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీపీ

<u>చండ్రుగొండ, జనవరి 4 - ప్రభాతవార్త:</u>



మండలంలో అర్హులైన 15 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను బుధవారం ఎంపీపీ పార్వతి పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు ఆమె వీటిని అందించారు. నిరుపేదలైన కుటుంబాల్లోని ఆడపిల్లలకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఏ సీఎం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో అర్హులైన వారు సొంత జాగాల్లోనే రూ.3 లక్షలతో ఇల్లు నిర్మించబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీవో తులసీరాం, ఎంపీటీసీ దారా బాబు, లంకా విజయలక్ష్మీ, ఆర్ఐ ముత్తయ్య, జిల్లా కో ఆప్షన్ మెంబర్ రసూల్, గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చంద్రారావు, చండ్రుగొండ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గాదె లింగయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేడ మోహన్‌రావు, సోషల్ మీడియా అధ్యక్షులు వంకాయలపాటి బాబురావు, మద్దిరాల చిన్న పిచ్చయ్య, గడ్డం శ్రీను, బానోత్ బీలు, గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్, పోశం హనుమంతరావు, బండి శ్రీకాంత్, మందా అనీల్, వీరప్రసాద్, బాల్య, బడికల శ్రవణ్‌కుమార్, గుగులోత్ రమేష్, బాటి రామారావు, ఆంగోత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డుల సమస్యలపై ఎస్ఎస్‌వోతో చర్చించిన రజాక్

<u>కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:</u> సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ లో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డిని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ బుధవారం కలిసి సెక్యూరిటీ గార్డుల వివిధ రకాల సమస్యలపై, ఏరియా గనులు, డిపార్ట్‌మెంట్‌లపై అంతర్గత భద్రత తదితర వాటిపై సుధీర్ఘంగా చర్చించారు. గతంలో చర్చించిన సమస్యలు పరిష్కరించినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుద్దాల నరసింగం, జనార్ధన్‌రావు, చంద్రమోహన్, రాజేష్ త్రిపాఠి, బాలాజీ, గులాంగౌస్‌లు పాల్గొన్నారు.



## యువత విద్యతో పాటు కళల్లో రాణించాలి

### - జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం

<u>కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 4 - ప్రభాతవార్త:</u> యువత విద్యతో పాటు కళల్లో కూడా రాణించాలని జిల్లా యువజన క్రీడల అదికారి సీతారాం అన్నారు. బుధవారం జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జానపద నృత్యాలు, జానపద గీతాలు, కబడ్డీ పోటీలు నిర్వహజంచారు. డీపీఆర్‌వో శ్రీనివాస్, డీవైఎస్‌వో సీతారాంలు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. వివేకానంద స్ఫూర్తిగా తీసుకొని యువత చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవాల్లో జిల్లాస్థాయి మొదటి బహుమతి పొందిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లా నలుమూలల నుంచి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉదయ్‌కుమార్, తిరుమలరావు, లక్ష్మయ్య, పీఈటీలు, పీడీలు , విద్యార్థులు పాల్గొన్నారు.



## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

<u>కొత్తగూడెం టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త:</u>



ఈ నెల 7వ తేదీన డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగాజాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా డీఎస్పీ వెంకటేశ్వరబాబు చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, ప్రభాకర్, ట్రస్టు సభ్యులు కంకణాల ఉజ్జీవ్‌రావు, లావుడ్యా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

## -బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

## -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సమక్షంలో ఆళ్లపల్లి మండలంలోని సీతానగరం, నడిమిగూడెం, మర్కోడు, సంది బంధం, లొంది గూడెం, గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన సుమారు 40 కుటుంబాలు సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, రేగా చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు ఆహ్వానించి పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో అన్ని రంగాలలో పురోగతిని ఇస్తున్నదని అన్నారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమాన్ని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ గూటికి చేరుతున్నారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు. సీఎం కేసీఆర్ వల్లే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో రాజకీయాలకతీతంగా అందరి సంక్షేమ ఫలాలు అందించి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఆసరా పెన్షన్, రైతులకు కోసం రైతుబంధు, రైతు భీమా, 24 గంటలు ఉచిత విద్యుత్, పేదల కోసం కళ్యాణ లక్ష్మి ముబారక్ వంటి అనేక పథకాలను అర్హులైన ప్రజలకు అందిస్తున్నారని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గంలోని ఏజెన్సీ గ్రామాలకు సీఎం కేసీఆర్ అధిక నిధులు కేటాయిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రతి మారుమూల ప్రాంతాలకు సిసి రోడ్లు, బిటి రోడ్ల నిర్మాణం కల్వర్టుల బ్రిడ్జిలు నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అని అన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతామని అన్నారు.




# జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

జూలూరుపాడు, జనవరి 4 - ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌ను కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు బుధవారం సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలన చేసినట్లు చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో గదులు, ఫర్నీచర్స్, పోలీసుల పనితీరు డ్రెస్ కోడ్‌తో పాటు వారి పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడమే కాకుండా గత ఏడాది నుంచి ఈ ఏడాది వరకు పోలీస్ స్టేషన్‌లో ఎన్ని కేసులు నమోదయ్యాయని




పరిశీలించారు. ఆయన వెంట సీఐ వసంతకుమార్, ఎస్సై పోటు గణేష్, సిబ్బంది ఉన్నారు.

# ఎస్‌టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 4 - ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రోపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆవిష్కరించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జిల్లా అధ్యక్షుడు బానోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, జాతిరత్నాలు పుస్తకాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భట్టు చందర్, రాష్ట్ర బాధ్యులు జ్యోతిరాణి, సుబ్బారావు, కొత్తగూడెం మండల అధ్యక్షుడు రమేష్‌లు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను పరామర్శించిన కూనంనేని

చుంచుపల్లి, జనవరి 4 - ప్రభాతవార్త:



మండలంలోని బాబూక్యాంప్ సర్పంచ్ గుగులోత్ బాబురావు తల్లి బేబీ సంస్మరణ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి బాబురావుతో పాటు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. ఆయన వెంట సాబీర్‌ఫాషా, సీపీఐ నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ విప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ సీఈవో

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు నరూతన సంవత్సర శుభాకాంక్షలను జెడ్పీ సీఈవో విద్యాలత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సురేందర్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సంజీవరావులు పాల్గొన్నారు. శాలువకప్పి సత్కరించారు.

# ప్రతీ గ్రామానికి, ప్రతీ ఇంటికి బీఎస్పీని చేరువచేద్దాం

పాల్వంచ, జనవరి 4 - ప్రభాతవార్త:

ప్రతీ గ్రామానికి, ప్రతీ ఇంటికి బీఎస్పీని చేరువ చేద్దామని, అందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోళ్ల ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం సయ్యద్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో పలువురు పట్టణ బీఎస్పీ కార్యాలయంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బారెల్లి అప్పారావు, శ్రీను, ప్రకాష్, కోలా మల్లిక, కేతిని కుమారిలు పాల్గొన్నారు.



# రేణుకా చౌదరిని కలిసిన ఎడవల్లి

కొత్తగూడెం టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త:

టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ బుధవారం మాజీ కేంద్ర మంత్రి గారపాటి రేణుకా చౌదరి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# విధులకు గైర్హాజరు విందులకు హాజరు

## -ప్రభుత్వ ఉపాధ్యాయుల నిర్వాకం

పినపాక ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విధులు హాజరు కాకుండా ప్రైవేటు విందు కార్యక్రమాల్లో పాల్గొనడం మండలంలో చర్చ నీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు బుధవారం సమీప మండలంలోని ఓ ప్రాంతానికి విందు భోజనాలకు హాజరై విధులకు ఆలస్యం అయ్యారు. వందల సంఖ్యలో బాలికలు విద్యను అభ్యసిస్తున్న పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బాధ్యతారహిత్యంగా వ్యవహరించడం పట్ల పలువురు మండిపడుతున్నారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని వివరణ కోరగా విందుకు హాజరైన వారు సెలవులో ఉన్నట్లు చెప్పడం గమనార్హం.



# పీసీసీ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మీటింగ్‌లో పాల్గొన్న ఎడవల్లి

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:

పీసీసీ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మీటింగ్‌లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. హైదరాబాద్ బోయినపల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రైనింగ్ క్లాస్‌లో ఆయన పాల్గొన్నారు.

# 'వరి' వైపే మొగ్గు

## ఊపందుకున్న యాసంగి నాట్లు

*కరకగూడెం,ప్రభాతవార్త:*
ఈ యాసంగి సీజన్‌లో కూడా రైతుల వరి సాగు వైపే మొగ్గు చూపుతున్నారు.పుష్కలంగా నీరుండడంతో అత్యధిక మంది రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు.వారం రోజుల నుంచి మండలంలో వరినాట్లు ఊపందుకున్నాయి.ఈ సీజన్‌లో సుమారు 5 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగుకానున్నాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు.ఇందులో అత్యధికంగా వరి పంట 3 వేల ఎకరాలు,మొక్కజొన్న,వినుములు పెసర, కంది,బొబ్బెర,నువ్వులు తదితర పంటలు సాగు చేస్తున్నారని అంచనా వేశారు.ఈ మేరకు రైతులు మొక్కజొన్న, నువ్వులు పంటలను ఎక్కువగా వేస్తున్నారు.ఈ రెండు పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది.వరిధాన్యాన్ని ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కోనుగోలు చేస్తుండగా,బహిరంగ మార్కెట్‌లో మక్కలకు మంచి డిమాండ్ ఉంది.ఈ నేపథ్యంలో రైతులు అత్యధికంగా ఈ పంటలనే సాగు చేస్తున్నారు.ఈ వర్షాకాలంలో సాదారణానికి మించి వర్షపాతం నమోదు కావడంతో భూగర్భజలాలు పైపైనే ఉన్నాయి.



**ముమ్మరంగా వరి నాట్లు**

మండలంలో చెరువులు కుంటలలో పుష్కలంగా నీరు ఉండడంతో కాలువల ద్వారా సాగు నీటిని విడుదల చేస్తుండడంతో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.చలి తీవ్రత దృష్ట్యా నారు ఎదగడంతో కాస్త ఆలస్యమైనప్పటికీ సంక్రాంతి పండుగ వరకు కూడా రైతులు నాట్లు వేస్తూనే ఉంటారు.మండలంలో బోరు బావులు ఎక్కువగా ఉండడంతో రైతులు వరికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.ఎక్కువగా దొడ్డు రకం వంటి వరి రకాలను పండిస్తున్నారు.ఈ విత్తనాలను సాగు చేయడం వలన 4 నెలలకే పంట చేతికి వస్తుంది.దీర్ఘ కాలిక రకాల కంటే స్వల్పకాలికాలనే సాగు చేస్తున్నారు.వానాకాలం పంట కంటే ఈ సీజన్లో దిగుబడి అధికంగా రానున్నది.

# సెయింట్ జోసెఫ్ పాఠశాలకు 60 వసంతాలు పూర్తి

**- ఈ నెల 8న సెంట్రల్ పార్కు నుంచి 6కే రన్**

**- వచ్చేనెల 4,5 తేదీల్లో డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్**

**- ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు**

**- విలేఖరుల సమావేశంలో ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 4 - ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రం సమీపంలోని కార్మిక ప్రాంతమైన దన్‌బాద్‌లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల 60వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా సంబురాలను అంబరాన్నంటేలా నిర్వహిస్తున్నట్లు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఓఎస్ఏ) ప్రతినిధులు తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఓఎస్ఏ అధ్యక్షుడు శ్రీనివాస్, స్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, సాయికృష్ణలు వెల్లడించారు. ఈ 60 ఏళ్ల వేడుకల సందర్భంగా ఈ నెల 8వ తేదీన కొత్తగూడెంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద ఉన్న సెంట్రల్ పార్కు నుంచి ఉదయం 7 గంటలకు 6కే రన్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ రన్ సెంట్రల్ పార్కు వద్ద నుంచి జాతీయ రహదారి మీదుగా లక్ష్మీదేవిపల్లి, పాలకేంద్రం, గోధుమవాగు బ్రిడ్జి, పాత డిపో సెంటర్, గణేష్ టెంపుల్ ఏరియా, ఎంజీరోడ్, సూపర్‌బజార్ నుంచి రైల్వే అండర్ బ్రిడ్జి, బస్టాండ్ సెంటర్, పోస్టాఫీస్ సెంటర్ మీదుగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంకు చేరుకుంటుందని చెప్పారు. డైమండ్ జూబ్లీ సందర్భంగా 'అందరికీ ఆరోగ్యం' అనే నినాదంతో ఈ రన్‌ను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు జిల్లా ఎస్పీ డాక్టర్ జి.వినీత్ ముఖ్య అతిథిగా, సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం విశిష్ట అతిథిగా, పర్సనల్ జీఎంలు ఆనందరావు, బసవయ్యలు పాల్గొని జెండా ఊపి ఈ రన్‌ను ప్రారంభిస్తారని చెప్పారు. ఈ రన్‌ను మూడు కేటగిరిలుగా నిర్వహిస్తున్నామని విద్యార్థులు, మధ్య వయస్కులు, సీనియర్ సిటిజన్లు ఇలా మూడు కేటగిరిలుగా నిర్వహించి అన్ని కేటగిరిల్లో మొదటి, ద్వితీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌ను తప్పక అందజేస్తామని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి మొత్తం 20 పాఠశాలల పీఈటీలు, 8,9,10 తరగతులు చదివే విద్యార్థులు మొత్తం 400 మంది వరకు పాల్గొనేందుకు ఆహ్వానం పలికామని అన్నారు. ఫిబ్రవరి 4వ తేదీన డైమండ్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, 5వ తేదీన డైమండ్ జూబ్లీ వేడుకలు ఉంటాయని అన్నారు. పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం ఉన్న విద్యార్థులు అందరూ ఈ వేడుకల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేఖరుల సమావేశంలో ఓఎస్ఏ జనరల్ సెక్రటరీ కవిత, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోష్, కోర్ కమిటీ మెంబర్లు మొబిన్‌పాషా, డీడబ్ల్యూ షేక్స్పియర్, రోహిణిదేవి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు కిరణ్, ప్రవీణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



**- 6కే రన్ కోసం ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం: శ్రీనివాస్, ఓఎస్ఏ అధ్యక్షుడు**


సెయింట్ జోసెఫ్ పాఠశాల 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే వేడుకల విజయవంతం కోసం ఈ నెల 8వ తేదీన 6కే రన్‌ను నిర్వహిస్తున్నాం. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఇందుకు కావాల్సిన అన్ని అనుమతులు కూడా తీసుకున్నాం. అదే విధంగా రన్‌లో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లాల నుంచి 20 పాఠశాలల పీఈటీలకు ఆహ్వానం పలికాం. 8,9,10 తరగతుల విద్యార్థులు సుమారు 400 మంది వరకు పాల్గొంటారు. మొత్తం మూడు కేటగిరిల్లో ఈ రన్ ఉంటుంది. విద్యార్థులు, మధ్య వయస్సు వారు, సీనియర్ సిటిజన్లు... వీరిలో మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికిబహుమతులతో పాటు పాల్గొన్న అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేస్తున్నాం. రన్‌ను ప్రారంభించేందుకు జిల్లా ఎస్పీ వినీత్, సింగరేణి డైరెక్టర్ బలరాంలకు ప్రత్యేక ఆహ్వానం పలికాం. ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. అదే విధంగా ఫిబ్రవరి నెలలో 4,5 తేదీల్లో జరిగే వేడుకలకు కావాల్సిన ఏర్పాట్లు కూడా చేస్తున్నాం. పూర్వ విద్యార్థులంతా కలిసి ఆర్థికంగా చేయూతను అందిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ ఈ రన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం.

**- ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయండి: బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్**

సెయింట్ జోసెఫ్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా ఆదివారం నాడు కొత్తగూడెంలో 6కే రన్‌ను ఏర్పాటు చేశాం. ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయండి. 2013 సంవత్సరంలో అంబరాన్నంటేలా స్వర్ణోత్సవ సంబరాలును జరుపుకున్నాం. అదే ఉత్సాహంతో, అదే స్ఫూర్తితో డైమండ్ జూబ్లీ వేడుకలను నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే వారి కోసం వసతి, భోజన సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి అన్ని విషయాలను అందులో అప్‌డేట్ చేస్తున్నాం. ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ పాల్గొనాలని ఆహ్వానం పలికాం. వచ్చేనెల 4,5 తేదీల్లో జరిగే డైమండ్ జూబ్లీ వేడుకలతో పాటు ఈ నెల 8వ తేదీన జరిగే రన్‌ను కూడా విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం.

# నెల్లిపాక సొసైటీ సీఈఓను సస్పెండ్ చేయాలని డీసీఓ ఆదేశాలు

*అశ్వాపురం,జనవరి 04,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 2021-22సంవత్సరం ఆడిట్‌లో 20,06,252 రూపాయలు అవకతవకలు జరిగినట్లు,సంఘం సీఈఓ రామారావు బాధ్యులని అసిస్టెంట్ రిజిస్ట్రార్,ఆడిటర్ బి ఏడుకొండలు నివేదిక సమర్పించడంతో స్పందించిన డీసీఓ సీఈఓను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అందులో 31.3.22నాటికి 15,04,181రూపాయలు సంఘం ఖాతాలో నిల్వ లేనట్లు,ట్రాన్స్ పోర్టు చార్జీలు 1,50,000రూపాయలు అదనంగా చూపినట్లు,విక్రయించిన టార్పాలిన్‌లను క్యాష్‌బుక్‌లో చూపించకుండా 1,37,150రూపాయలు,గన్నీసంచుల కొరత ˇ1,74,669రూపాయలు, ఓచర్లు ఇవ్వకుండా ఫిక్స్‌డ్ డిపాజిట్ల మీద వడ్డీల రూపంలో27,054రూపాయలు,ఓచరు ్ల లేకుండా ఇతర పేమెంట్ల రూపంలో 13,198రూపాయలు అవకతవకలు జరిగినట్లు ఆడిటర్ లెక్కలు చూపించారు.

# అగ్నిప్రమాద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని వినతి

*అశ్వాపురం,జనవరి 04,ప్రభాతవార్త*



మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన గుంజాల కృష్ణ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం మండల నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబసభ్యులు ఇంటి నిర్మాణంకోసం అప్పుగా తీసుకున్న 2.50లక్షల రూపాయలు ఇంటిసామాగ్రితో కలిపి 6లక్షల రూపాయల మేర ఆస్తినష్టం జరిగిందని,కట్టుబట్టలతో మిగిలిన వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు మాడుగుల సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి యాసాని వెంకటరమణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవెల్లి వెంకటేశ్వరరావు,జిల్లా సహాయ కార్యదర్శి తాటిపాముల ఐలయ్య,జిల్లా కార్యవర్గసభ్య ప్రత్యేక ఆహ్వానితులు దడిగల కొండయ్య,పట్టణ అధ్యక్షులు లింగంపల్లి నాగేశ్వరరావు,నడికోట వెంకటేశ్వర్లు,అద్దంకి చిన పాపారావు,బాధిత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# రైతులు ఆటో స్టాటర్లను తొలగించాల్సిందే : విద్యుత్ శాఖ

**-తొలగించలేమంటున్న రైతులు**

*పినపాక ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా రైతులు తమ మోటార్లకు బిగించిన ఆటో స్టాటర్లను వెంటనే తొలగించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏడూళ్ళ బయ్యారం విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏడూళ్ళ బయ్యారం విద్యుత్ శాఖ ఏఈ కావ్య ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని రాయిగూడెం గ్రామానికి చెందిన రైతుల మోటర్లకు అమర్చిన ఆటో స్టాటర్లను తొలగించే ప్రయత్నం చేయగా స్థానిక రైతులు ఆందోళనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలు విద్యుత్ పంపిణీ ఇస్తుంటే విద్యుత్ అధికారులు మాత్రం ఆటో స్టాటర్లు తొలగించాలని రైతులను ఇబ్బందులు పెడ్డుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటో స్టార్టర్లు లేకపోతే తమ పొలాలు ఎండిపోయి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని రైతులు తెలియజేశారు. ఏఈ కావ్య స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళన చేస్తున్న రైతులను చెదరగొట్టారు. అధికారుల విధులకు అడ్డంపడితే కేసులు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు - 2023

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 4, ప్రభాతవార్త :

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 44వ డివిజన్ భక్త రామదాసు కళాక్షేత్రం నందు యువజన, క్రీడలు శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్ధాయి యువజన ఉత్సవాలు 2023 కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజలన చేసి నిర్వహించారు. ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ..... ప్రతి సంవత్సరం జనవరి 5న ఈ యువజన ఉత్సవాలు గనంగా జరుగుతాయని, గత 2సంవత్సరాల నుండి కరోనా వలన నిర్వహించలేదన్నారు. ఈ నెల యూత్ వీక్స్ (యువజన వారోత్సవాలు) అంటారు. భారతదేశ సాంప్రదాయ నృత్యాలు, గేయాలు, జానపద సాంప్రదాయాలు అంతరించి పోకూడదని జానపద నృత్యాలు, గేయాలను పోటీలో నిర్వహిస్తున్నారు. వివేకానంద



చెప్పినట్టు మందలో ఉండవద్దు... వందలోఒకడిగా ఉండలని పాటిస్తూ ఈ పోటీల వలన ఒకరిని చూసి మరొకరు మనలో ఉన్న నైపుణ్యాన్ని మంచి ప్రదర్శనని తెలసుకోవడానికి ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రాచీన సాంప్రదాయాలను గౌరవిస్తూ గ్రామీణ ప్రాంతాలలో జానపద నృత్యాలు, గేయాలకు అందరించి పోకూడదనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి గ్రామీణ కళాకరులను ప్రోత్సహిస్తూ ఇటీవల కాలంలో జానపద గాయకుడు కిన్నెర మొగిలయ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ అభినందించి ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు. కళాకారులందరూ మంచి ప్రదర్శనని చేసి రాష్ట్రస్ధాయిలో నేషనల్ స్ధాయిలో మొట్టమొదటి స్ధానంలో ఖమ్మం జిల్లా ఉండాలని కళాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, అదనపు కలెక్టర్ మధుసూదన్‌రావు, ఉప మేయర్ ఫాతిమా జోహారముక్తర్, డిఎస్‌వో పరందామరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# గాయాలు పాలైన జర్నలిస్టుకు టీయుడబ్ల్యుజె స్నేహహస్తం

## 2వ దఫా 5అంతస్తుల భవనం నుంచి బాధితున్ని మోసుకు వచ్చిన జర్నలిస్టులు

ఖమ్మం, జనవరి 4, ప్రభాతవార్త :

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రగాయాలు పాలైన రఘునాథపాలెం మండల వార్త విలేకరి పాశం వెంకటేశ్వర్లుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సారధ్యంలోని జర్నలిస్టుల బృందం మరో మారు



స్నేహహస్తం అందించారు. ఖమ్మంలోని చైతన్యనగర్‌లో నివాసం ఉంటున్న 5 అంతస్తుల అపార్ట్‌మెంట్ నుంచి బాధితున్ని భుజాలపై స్ట్రక్చర్ సహాయంతో మోస్తూ కిందకు దించి అనంతరం శ్రీరక్ష ఆస్పత్రికి బుధవారం తరలించారు. బాధితునికి ఆసరాగా ఎవ్వరు లేకపోవడంతో ఆకుతోట ఆదినారయణ తన యూనియన్ సభ్యులను అప్రమత్తం చేసి తోటి జర్నలిస్టు పాశం వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాద్యక్షులు టీఎస్ చక్రవర్తి, సహకార కార్యదర్శి ఎస్‌కె జానీపాషా, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, సహాయ కార్యదర్శి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, నాయకులు శ్రీధర్, రామకృష్ణ, పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యాశాఖపై జడ్పీలో సభ్యుల గరం గరం

## కంటి వెలుగు పై దృష్టి పెట్టాలి

## పలు శాఖల పనితీరుపై జిల్లా పరిషత్‌లో సమీక్ష

ఖమ్మం, జనవరి 4, ప్రభాతవార్త :

జిల్లాలో విద్యాశాఖ పనితీరుపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యాశాఖ పనితీరు సక్రమంగా లేదని, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, క్షేత్రస్ధాయిలో పాఠశాలలు ఆశించిన మేరకు అభివృద్ధికి నోచుకోవడం లేదని పలువురు జడ్పీటీసీలు, ఎంపీటీలు, పలువురు ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సర్వసభ్య





సమావేశం జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అధ్యక్షతన బుధవరం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్, గ్రామీణాభివృద్ధి, విద్య, కంటివెలుగు కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.... కంటివెలుగు కార్యక్రమ నిర్వహణకు జిల్లాలో 55బృందాలను ఏర్పాటు చేసినట్లు, ఈ నెల 18న ప్రారంభించి 100రోజులు పనిదినాల్లో ఈ కార్యక్రమాఇన్న పూర్తి చేయుటకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో 300, పట్టణ ప్రాంతాల్లో 400మందికి స్కీని ంగ్ చేయను న్నట్లు ఆయ న అన్నారు. ఏ గ్రామంలో, ఏ దేశంలో ఏ రోజున కంటి వెలుగు శిబిరం నిర్వహించేది ముందస్తుగా ప్రజలకు టాం టాం ద్వారా విస్తృత ప్రచారం



కల్పించాల న్నారు. ప్రజాప్రతినిదులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. తొలిమెట్టు సమర్ధవంతంగా అమలుచేసి, జిల్లాను విద్యాపరంగా ప్రధమ స్ధానంలో నిలుపుటకు కృషి చేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించే వారు నైపుణ్యం కలిగి ఉండాలని, వారికి శిక్షణ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం చేపట్టినట్లు , ఈ దిశగా ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనలో అవగాహన కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ వారి వారి ప్రాంతాల్లో సమస్యలను అధికారులు దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్ధానిక సంస్ధల అదనపు కలెక్టర్ స్నేహలతమొగిలి, జడ్పీసీఈవో వివి అప్పారావు, జిల్లా అదికారులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.




## ముత్యాలమ్మ గుడివద్ద వేలం పాటలు వాయిదా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర సందర్భంగా పలు దుకాణాలు నిర్వహించేందుకు బుధవారం వేలంపాటలు నిర్వహించాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల ఈ వేలంపాటలను ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను ఆలయ కమిటీ నిర్వహిస్తుంది. ఈ జాతర సమయంలో పలు దుకాణాలు ఏర్పాటు చేసుకొనుటకు ఈ వేలంపాటలు నిర్వహించనున్నారు. పూర్తి వివరాల కోసం 9492770500 నెంబర్‌కు సంప్రదించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా స్థాయి పోటీలకు త్రివేణి ఐఐటీ విద్యార్ధి ఎంపిక

ఖమ్మం విద్యావిభాగం,జనవరి 4, ప్రభాతవార్త :



రాష్ట్ర సోషల్ స్టడీస్ ఫోరమ్ వారు మంగళవారం నిర్వహజంచిన సాంఘీకశాస్త్రం ప్రతిభా పాటవపరీక్షలో ఖమ్మం నగరంలోని త్రివేని పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పులబాల టోక్మనరిని ద్వితీయ బహుమతి సాధించిందని, ఈ నెల 7వ తేదీన నిర్వహించే జిల్లాస్ధాయి పోటీలలో పాల్గొంటుందని పాఠశాల డైరెక్టర్ డా।7 వీరేంద్రచౌదరి తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్ధిని ప్రతిబా పాటవాలు కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, త్రివేణి, కృష్ణవేని విద్యాసంస్ధల అదిపతి వై వెంకటేశ్వరరావు, సీఆర్వో మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, అకాడమిక్ ఇన్‌చార్జీ ముస్తాఫా, ఐఐటీ అకాడమిక్ ఇన్‌చార్జ్ అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జీ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

## బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిపై ఎల్‌టీఆర్ కేసులు నమోదు చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో బహుళ అంతస్తు నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎల్‌టీఆర్ కేసులు నమోదు చేయాలని ఏఎస్‌పీ, ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్‌కు బుధవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఏజెన్సీ 1/70 చట్టానికి విరుద్ధంగా భారీ కట్టడాలను నిర్మిస్తున్నారని వెంటనే అట్టి నిర్మాణాలను నిలుపుదల చేయాలని, వినతిపత్రంలో పేర్కొన్నారు. కే.మురళి, నర్సింహారావు, వెంకటరమణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## అగ్నిప్రమాద కుటుంబానికి దోసపాటి వితరణ

అశ్వాపురం,జనవరి 04,ప్రభాతవార్త.



మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుంజాల కృష్ణ పూరిల్లు దగ్ధమై,వారి కుటుంబం వీధినపడగా స్పందించిన దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు,శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు బుధవారం బాధితులను ఓదార్చి వారికి బియ్యం,వంటపాత్రలు,నిత్యావసర వస్తువులు అందజేశారు. ఆయనతోపాటు పరామర్శకు హాజరైన జిల్లా రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వరరావు,భారజల కర్మాగార ఉద్యోగి ఎం వెంకటేశ్వర్లు 1000రూపాయలు నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గురుకృష్ణ,శివకామేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యఖర్చులకు ముస్లిం మైనారిటీ



## సంక్షేమ సమితి ఆర్థిక సాయం

అశ్వాపురం,జనవరి 04,ప్రభాతవార్త.

మండలకేంద్రంలోని చవిటిగూడెంకు చెందిన షేక్ షాజిదా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ముస్లిం మైనారిటీ సంక్షేమ సమితి నాయకులు బుధవారం ఆమె వైద్యఖర్చులకు 5వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార ్యక్రమంలో ముస్లిం మైనారిటీ సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాషా,మండల అధ్యక్షులు షేక్ సత్తార్,ఉపాధ్యక్షులు షేక్ అంజాద్ పాషా,ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ అజీజ్,కోశాధికారి మొహమ్మద్ నాగూల్ పాషా,కార్యవర్గసభ్యులు షేక్ అబ్దుల్ బారీ,మొహమ్మద్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ

అశ్వాపురం,జనవరి 04,ప్రభాతవార్త.

ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావును బుధవారం మండలకేంద్రంలోని రైతువేదిక వద్ద అశ్వాపురం మాజీ ఎంపీపీ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లు మల్లారెడ్డి మర్యాద పూర్వకంగా



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 4:



సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం అని మణుగూరు ఏరియా సింగరేణి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు, పీకే ఓసీ ప్రాజెక్టు అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ అన్నారు. ఆయన బుధవారం ఇల్లందు క్లబ్‌లో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చదువు కేవలం మగవారికి మాత్రమే అన్న రోజుల్లో ఆడవాళ్లు కూడా ఎందులో తీసిపోరు అని, చదువుతోనే దేశ పురోగతి సాధ్యమని అన్నారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సింగరేణి ఏరియా ఆసుపత్రి మాజీ స్టాఫ్ నర్సు, సామాజిక కార్యకర్త కన్నమ్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. సింగరేణి బీసీ లైజర్ ఆఫీసర్ నియామకం, సింగరేణి బీసీ ఉద్యోగుల హక్కుల సాధనకై ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో మదార్ సాహెబ్, సర్వే ఆఫీసర్ సర్వర్ నబి, షేక్ అబ్దుల్ రవూఫ్, దాసి వీరభద్రయ్య, సురేష్, ఎండీ అమీనుద్దీన్, చెరుకు వెంకటేశ్వర్లు, గుండాల ఉపేందర్, ఎంవి శ్రీనివాస్, బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్, సేవా కార్యాదర్శి షాకీరా, సంధ్య, శోభ, సత్యవతి, రమ, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు బాధితులకు ఐఎఫ్‌టీయూ మద్దతు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 4:

గోదావరి ముంపు బాధిత కుటంబాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్ పాష అన్నారు. కృష్ణసాగర్ అటవీ ప్రాంతంలో మణుగూరు–కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కన తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని ఆందోన నిర్వహిస్తున్న శిబిరాలకు చేరుకుని మద్దతు తెలిపారు. గోదావరి ముంపు బాధిత కుటుంబాల సమస్య శాశ్వత పరిష్కారానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. గోదావరి వరద ముంపు నిరాశ్రయలైన తమకు ప్రత్యేక నిధులు కేటాయించాలని చేస్తున్న ఆందోళనకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ తమ సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు మిడిదొడ్డి నాగేశ్వరరావు, ఏరియా అధ్యక్షులు ఎ.మంగిలాల్, నల్లమోతు సురేష్, ముత్యాల సత్యనారాయణ, జక్కం కొండల్‌రావు, బట్టు రవి, ఇరప మనోజ్, సున్నం భూలక్ష్మీ, సుజాత, ఎట్టి లక్ష్మన్, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## బీటీపీఎస్ భూముల్లో సాగు చేయవద్దు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 4:



మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) రైల్వేట్రాక్ ఏర్పాటు కోసం భూ సేకరణ చట్టం ద్వారా సేకరించిన భూముల్లో ఎటువంటి వ్యవసాయ పనులు, ఇతర కార్య కలాపాలు చేయరాదని మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు అన్నారు. ఆయన బుధవారం విలేకరుల తో మాట్లాడారు. బీటీపీఎస్ రైల్వేలైన్ కొరకు భూ సేకరణ చట్టం ద్వారా సమితిసింగారం, మణుగూరు రెవెన్యూ గ్రామాల్లో భూములు, రామానుజవరం రెవెన్యూ పరిధిలోని కొండాయిగూడెం, సాంబాయిగూడెం, విజయనగరం, రామానుజవరం గ్రామాల పరిధిలోని భూములు సేకరించి అవార్డు ప్రకటించామన్నారు. పరిహార నగదును నిర్వాసితులకు చెల్లించామన్నారు. పరిహారం తీసుకున్న వారి నగదును ఆర్అండ్ఆర్ అథారిటీలో జమ చేశామన్నారు. ఎట్టి పరిస్థితిలో ఆ భూములు సాగు చేయరాదని హెచ్చరించారు. ఈ భూముల్లో సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు లీలావతి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో కష్ట చేస్తున్న కార్మికులకు వేతనాలు ఇవ్వలేని తెలంగాణ ప్రభుత్వం

**-గిరిజన అవుట్ సోర్సింగ్ డైలీ వేజ్ వర్కర్లకు వెంటనే వేతనాలు చెల్లించకుంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులను అడ్డుకుంటాం..**

**-బిఎస్పి నేత అల్లెం కోటి**



మణుగూరు రూరల్,జనవరి 04 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలోని అవుట్ సోర్సింగ్,కాంట్రాక్ కార్మికులకు గత 21 నెలలుగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని బిఎస్పి నాయకులు అల్లెం కోటి ఘాటుగా విమరి ్శంచారు. బుధవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గేట్ ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు బిఎస్పి నాయకులు అల్లెం కోటి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం అంటూ ప్రగల్బాలు పలుకుతున్న అధికార పార్టీ నేతలు కష్టం చేసిన కార్మికులకు వేతనాలు చెల్లించక పోవడం సిగ్గుచేటు అన్నారు. హాస్టల్లో పని చేస్తున్న ఎస్టి కార్మిక వర్గం..ఇంటి అద్దెలు,విద్యుత్ బిల్లులు,పాలబిల్లులు,పిల్లల స్కూల్‌ఫీజులు కట్టలేక రెండు సంవత్సరాలుగా నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నలుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఉండటం,జిల్లా చైర్మన్ కూడా ఆదివాసీ గిరిజనుడై ఇంచార్జీ మినిస్టర్ ఉండి,ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న గిరిజన అవుట్ సోర్సింగ్ కార్మికులకు న్యాయం చేయక పోవడం దారుణమన్నారు. కార్మికులు గత్యంతరం లేక గత రెండు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తుండటంతో ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గిరిజన అవుట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో అధికార పార్టీ నాయకులను అడ్డుకుంటామని,భద్రాచలం ఐటిడిఏ కార్యాలయాన్ని బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామన్నారు. బిఎస్పి నాయకులు మడకం శ్రీను, కొమరంశ్రీను, సైదులు,సోంబాబు,జిలా ్ల ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర పాల్గొన్నారు.

# పదకొండో వేతన ఒప్పందంతో గ్రహణం వీడింది : సారయ్య

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణి కార్మికులు గత పద్దెనిమిది నెలలుగా ఎదురు చూస్తున్న వేతన సవరణ ఒప్పందం ఈనెల 3వ తేదీన కలకత్తాలో జరిగిన సమావేశంలో కోలిండియా యాజమాన్యం ఒప్పుకోవడంతో ఎట్టకేలకు గ్రహణం వీడిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటి డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె.సారయ్య అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓసీపిలో బుధవారం ఉదయం పిట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. పదకొండో వేతన సవరణ సమవేశానికి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య హాజరయ్యారని వివరించారు. జేబీసీసీఐ సమావేశంలో యాజమాన్యం 19 శాతం



పెరగడానికి అంగీకరించారని దీనిపై మినిట్స్ అగ్రిమెంట్ జరిగిందన్నారు. పదో వేజ్ బోర్డులో 20 శాతం పెరగడం వలన ఒకటో కేటగరి కార్మికునికి రూ.4800 పెరగడం జరిగిందని, పదకొండో వేజ్‌బోర్డులో 19 శాతం పెరగడం వలన ఒకటో కేటగరి కార్మికునికి సుమారుగా రూ.7 వేల వరకు పెరుగుతాయని అన్నారు. ఇది 1.7.2021 నాటి బేసిక్ పైన లెక్క కడతారని తెలిపారు. ఇంకా అలవెన్సులపైన, ఎల్టీసీ, ఎల్ఎల్టీసీ, లీవుల పెంపుదలపై చర్చలు జరగాల్సి ఉందని తదుపరి చర్చల తర్వాత పూర్తి స్థాయిలో ఎగ్రిమెంట్ జరుగుతుందని తెలిపారు. కొంత మంది అవగాహన లేని నాయకులు వేజ్‌బోర్డు అగ్రిమెంట్‌పై తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. కార్మికులను మభ్యపెట్టి కాలం గడుపుతూ జాతీయ సంఘాలను విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఏదిఏమైనా మెరుగైన వేతన ఒప్పందం జరిగిందని, ఇది జాఈయ సంఘాల విజయమని కొనియాడారు. ఈ పిట్ సమావేశంలో బ్రాంచి సహాయ కార్యదర్శి దాసరి రాజారామ్, పిట్ కార్యదర్శి సంజీవాచారి, గడదాసు నాగేశ్వరరావు, గాలీబ్ సాహెబ్, జక్కుల శ్రీనివాస్, లింగన్న, తిరుమలరావు, బొల్లెద్దుల శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే విజయం దక్కుతుంది : జీఎం




**ఇల్లెందు, ప్రభాతవార్త :**

కష్టపడి చదివితే విజయం దక్కుతుందని ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు అన్నారు. జీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి నవంబర్ 3 నుంచి సింగరేణి సేవా సమితి ద్వారా ఉచిత దేహదారుడ్య శిక్షణ తరగతులను స్థానిక రన్స్ అండ్ గోల్ఫ్ స్టేడియంలో నిర్వహించామని, శిక్షణకు 127 మంది అభ్యర్థులు హాజరవ్వగా, 81 మంది అభ్యర్థులు తుది పరీక్షకు అర్హత సాధించారని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి అర్హ సాధించిన అభ్యర్థులు ప్రిలిమినరీ, దేహదారుడ్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని ఇక ముందు చివరిగా ఒకటే లక్ష్యం ఉందన్నారు. ఏకాగ్రతతో కష్టపడి చదివితే చివరి రాత పరీక్షలో విజయం సాధిస్తారని తెలిపారు. తుది పరిక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను స్థానిక సీఐ, ఇతర నిపుణుల సలహాలతో కొనుగోలు చేసి స్థానిక సీఈఆర్ క్లబ్ గ్రంథాలయం నందు ఏర్పాటు చేయడం జరిగిందని, తుది రాత పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే సింగరేణి సేవా సమితి ద్వారా తర్వరలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే వారికి రాత పరీక్షకు సంబంధించిన క్లాసులను ఏర్పాటు చేస్తామని, ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని, నిజాయితీతో పనిచేసి కుటుంబానికి, దేశానికి సేవలు అందించాలని జీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## హైస్కూల్‌లో బోధనాభ్యసన సామాగ్రిమేళా



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని హైస్కూల్‌లో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా తోలిమెట్టుకు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన ఎంపీపీ భూక్య రాధ,తహాశీల్దార్ కే.వి శ్రీనివాసరావులు పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన బోధనాభ్యసన సామాగ్రిని లోకాస్ట్, నోకాస్ట్‌తో సృజనాత్మకంగా, సులభంగా, సరళంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తయారీ చేశారు. టీఎల్ఎం మేళాను పలు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించి తయారీ చేసిన విధానాన్ని మెచ్చుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోడ నిరోషా, విద్యాకమిటీ ఛైర్మన్ హరికిషన్, ఎంఈఓ టి. రాంసింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు ,ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి జగన్, వివిధ సంఘాల ప్రతినిధులు, మండల,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎంపీపీ భూక్య రాధ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన టీపీఎల్ 6 సీజన్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొంది విజేతలకు ఎంపీపీ భూక్య రాధ, టిటిఎఫ్ రాష్ట్ర అద్యక్షులు లక్ష్మన్, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు హథిరాం నాయక్, స్థానిక సర్పంచ్ బోడ సరిత,కోయగూడెం సర్పంచ్ పూనెం ఉమాల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో టిపిఎల్ 6 కమిటి సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని దాసుతండా పంచాయతీలోని లచ్చుతండాలో 14 లక్షల వ్యయంతో ఎల్‌టి ఎస్టీ ఎంప్లాయిస్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో మంజూరు అయిన లైబ్రరీ నిర్మాణ పనులకు ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ బుధవారం కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంప్లాయిస్ ఆసోసియేషన్ ఏర్పాటు చేసుకుని ఇలాంటి ఏజెన్సి గిరిజన ప్రాంతంలో పుస్తక సముదాయాన్ని ఏర్పాటు చేయడం హర్షిందగత విషయం అని అన్నారు. భవిష్యత్తులో ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులకు,యువకులకు ఈ గ్రంధాలయం ఒక గొప్ప నిధి కాబోతుందని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సర్పంచ్ బానోత్ ప్రియాంక, ఎంపీటిసి బాలకృష్ణ, స్థల దాత భూక్య పూల్యా, భూక్య నందా,ద్వాలియా, నాయకులు బానోత్ రామనాయక్, గుగులోత్ నరేందర్, గన్నా, ఆసోసియేషన్ సభ్యులు గుగులోత్ మోతిలాల్,లక్‌పతి, నర్సింగ్, వెంకన్న, బోడ గన్న, రాహూల్ పాల్గొన్నారు.

## బిఎస్పీ ఫోన్ ట్యాప్ చేయడం అప్రజాస్వామికం

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 04, ప్రభాతవార్త:**

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం బహుజన సమాజ్ పార్టీ నాయకులతో పాటు రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని పార్టీ జిల్లా ఇంచార్జి విజయ్ కాంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన వ్యక్తిగత గోప్యత హక్కుకు విరుద్ధంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ నేరంపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరగం నాగన్న, అయితం ఉపేందర్, దారా ప్రసాదరావు, పాల్వాయి బుచ్చిరాములు, అయినాల పర్శురాములు, జినక లక్ష్మణ్, ఎడ్ల శ్రీనివాస్, జినక కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య విధాన పరిషత్‌లోకి వెళ్లాక ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందేందుకు ప్రభుత్వం ప్రత్యేక వైద్య నిపుణులను నియమించింది. ఈ మధ్య కాలంలోనే ఆస్పత్రిలో ఆఫరేషన్ థియేటర్‌ను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. నూతన హంగులతో నడుస్తున్న ఆస్పత్రిలో అదే రీతిలో వైద్యం అందుతుందో లేదో అని ఎమ్మెల్యే పరిశీలించారు. రోజువారి ఓసీ సంఖ్య పెరగేందుకు వైద్యలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం ఏర్పడాలని, అదే రీతిలో సేవలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో డెలివరీ అయిన మహిళలకు కేసీఆర్ కిట్లను ఎమ్మెల్యే హరిప్రియ అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రిలోని పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో పరిశుభ్రత చర్యలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఇల్లెందు ఏరియాలోని సింగరేణి పాఠశాలలో బుధవారం 96వ వారం పరిశుభ్రత చర్యలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో, అదే విధంగా మన పాఠశాల శుభ్రత అంతే ముఖ్యమని, మన పరిసరాలు శుభ్రంగా ఉంటే మన ఇళ్ల బాగుంటుందని, గ్రామం బాగుంటుందని, దేశం బాగుంటుందని అన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసమ్మ, బొద్దుల శ్రీనివాసరావు, డి.మేరి, పద్మావతి, సీతామాలక్ష్మి, ధనలక్ష్మి, సురేష్ బాబు, లక్ష్మినారాయణ, వీరన్న, వీరభద్రయ్య, రాజాగౌడ్ పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాన



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మన ఊరు మన బడి కార్యక్రమంలో టేకులపల్లి పాఠశాల ఎంపీక కావడంతో ఆ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ బోడ సరిత శంకుస్థాపన చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటిసిలు బాలకృష్ణ,ఉపసర్పంచ్ కె. సురేష్, వార్డు సభ్యులు నోముల భానుచందర్, తాటి రవి, పంచాయతీ కార్యదర్శి ఎల్ కిరణ్, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మణ్, ఉపాద్యాయులు భాస్కర్, పాఠశాల చైర్మన్ శంకర్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి బోడ బాలునాయక్, ధరావత్ సురేష్, బిచ్చు పాల్గొన్నారు.

# అదుపులేని ఆటో డ్రైవింగ్‌లతో ప్రజలు బెంబేలు

దమ్మపేట రూరల్ ప్రభాతవార్త : ఆటో డ్రైవర్ల అధుపులేని డ్రైవింగ్ లు, మితిమీరిన వేగంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా ప్యాసింజర్ ఆటోలలో, ట్రాలీ ఆటోలలో ఓవర్ లోడ్ లు వేసుకొని మితీమీరిన వేగంతో ప్రయాణాలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొందరికి డ్రైవింగ్ లైసెన్సులే ఉండవు, మరికొందరికైతే అసలు మైనారిటీ తీరకుండానే ఆటో డ్రైవర్ అవతారమెత్తి నడిరోడ్డుపై ఆటోలతో చెక్కెరలు కొడుతుంటారు. ఏదైనా జరగరానిది జరిగితే మాత్రం అక్కడ సంబందిత డ్రైవర్ ఎవరూ కనిపించరూ. ప్రధానంగా మందలపల్లి కూడలి, దమ్మపేట మెయిన్ సెంటర్ లు మల్కారం నుండి వచ్చి పోయే ఆటోలతో రోజురోజుకి ప్రజలు బెంబేలెత్తుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు పెరిగిన డీజిల్ ధరలకు సరిపడా ఆటో యాజమాన్యం కూడా తమకు ఆదాయం గడించుకోవాలనే ఉద్దేశ్యంతో అధికలోడుతో ప్రయాణాలు సాగించాల్సి వస్తుందని ఆటోవాల చెప్పకుండానే చెబుతున్నారు. ఐతే ప్రమాదాలు జరిగితే మాత్రం నష్టపోతున్నది ప్రజలే. ఇదంతా ఒక రకమైతే మరొక విదంగా చూస్తే ఏ సంబంధం లేని వ్యక్తులకు అతివేగంతో వచ్చే వాహనాల వలన పొంచి ఉన్న ప్రమాదాలు కూడా లేకపోలేదు. ఎవరి మార్జిన్ లో వారే వెళ్ళినా సరే ట్రాఫిక్ నిబంధనలు తెలియని, వంటబట్టని కొందరు వాహనదారులు అతి వేగంతో మార్జిన్ లేకుండా ఓవర్‌టేక్ చేయడం, వేగంగా క్రాస్ చేయడంతో ద్విచక్రవాహనదారులు రోడ్లపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులక్రితం మందలపల్లి వద్ద జరిగిన పెనుప్రమాదం ఎన్ని కుటుంబాలనో దిక్కులేని వారిని చేసింది. మరికొంతమందిని వికలాంగులను చేసింది. దీనికి కారణం అతి వేగం, నిర్లక్ష్యం రెండూ ఉన్నాయి. ఒక్క క్షణం నిదానం పాటిస్తే ఇరువర్గాల వారి కుటుంబాలకు ఎటువంటి నష్టం ఉండేది కాదు, ఈ రోజు ఈ విషయం చర్చించుకోనవసరం లేదు. స్థానికంగా ఉన్న పోలీస్ అధికారులు ఎన్ని సార్లు చెప్పినా, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన పెంచినా చెవిటివారి ముందు శంఖం ఊదిన మాదిరిగానే కొందరు అతిగా ప్రవర్తిస్తూ ఎదుటివారి ప్రణాలను బలి తీసుకుంటున్నారు. ఎవరికి వారే సామాజిక బాధ్యతో అతివేగాన్ని నిరోదించుకోవాలని, భద్రంగా డ్రైవింగ్ లు చేస్తూ తమ గమ్యాన్ని చేరుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

# నవభారత్ కంపెనీలో కాంట్రాక్టు ఉద్యోగి మృతి

## - స్పందించని యాజమాన్యం- మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన



పాల్వంచ క్రైం, జనవరి 4 - ప్రభాతవార్త: పాల్వంచ నవభారత్ కంపెనీలో విధులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగికి న్యాయం చేయాలని కోరుతూ మృతదేహంతో కుటుంబ సభ్యులు ధర్నా చేపట్టారు. కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగిగా నవభారత్ కంపెనీలో లక్ష్మారెడ్డి కాంట్రాక్టర్ వద్ద విధులు నిర్వహిస్తున్న దామళ్ల బాబురావు (30) ప్రమాదశాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయాడు. యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆందోళనకు దిగారు. మృతుడికి భార్య, ఒక పాప ఉంది. ఉదయం పది గంటల సమయంలో ప్రమాదం జరిగినా యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వలేదు. దీంతో ఆగ్రహించిన వారు గేట్ ఎదుట ధర్నాకు దిగారు. సంఘటనా స్థలానికి పాల్వంచ సీఐ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని బాధితులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు లక్కినేని సురేందర్‌రావు అక్కడికి చేరుకొని బాధితులకు మద్దతు తెలిపారు.

# సిహెచ్‌సిలో 24గంటలు వైద్య సేవలు



**ప్రజలకు అందుబాటులో అధునాతన సేవలు**

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో గల కమ్యునిటి హెల్త్ సెంటర్‌లో 24గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని స్థానిక ఈ క్రమంలో అనేక మంది మార్గ మధ్యలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు మనం చూశామని వీటిని దృష్టిలో పెట్టుకొని వైద్యసేవలు మెరుగు పరిచేందుకు గాను ముఖ్యమంత్రి కెసిఆర్, ఆరోగ్య మంత్రి హరీష్‌రావులను కలిసి చేస్తుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనులు నిర్వహిస్తుందని అన్నారు. అశ్వారావుపేటలో







ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు పేర్కొన్నారు. స్థానిక సిహెచ్‌సిలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా ప్రత్యేక చొరవతో మంజూరి కాబడిన ఆపరేషన్ థియేటర్, ఎన్‌సిడి క్లినిక్, రోగుల విశ్రాంతి హాల్‌ను ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు, డిసిహెచ్‌ఎస్ రవిబాబులు ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన నియోజకవర్గం రాష్ట్రానికి చివర ఉండటం వలన మన సోదర సోదరీ మణులు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని సమస్యను వివరించడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై స్పందించిన వారు వైద్య నిపుణులను ఏర్పాటు చేయడంతో పాటు ఆపరేషన్ థియేటర్, ఎన్‌సిడి క్లినిక్‌ను, వెయిటింగ్ గది ఏర్పాటు చేశారని అన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండే ఇక్కడే అన్నిరకాల వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. అదే విధంగా 24గంటలు ఇక్కడ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల బలోపేతానికి విశేషంగా కృషి 100వ పడకల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అదే విధంగా వైద్య సేవల పెంపుదలకు కృషి చేసిన డిసిహెచ్‌ఎస్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సిహెచ్‌ఎస్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, ఆరోగ్యశాఖ నిపుణులు, బిఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 4: మండలంలోని దామెర గ్రామంలో బుధవారం రోజున టిఎల్ఎం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తొలిమెట్టులో భాగంగా పాఠశాలకు వచ్చిన .జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ప్రారంభించి అనంతరం పి.ఆర్.టి.యు క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఆనంతరం పిఆర్‌టియు తెలంగాణ హన్మకొండ జిల్లా అధ్యక్షులు రావు కార్ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనుసంధానంతో నడుస్తున్న పి.ఆర్.టి.యు యూనియన్ ఏర్పాటు చేసిందని టీచర్ల సమస్యలను జడ్పీచైర్మన్ తో ముఖ్యమంత్రి గారికి తెలియపరుచుటకు సముఖంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు ఎంపిపి మేకల స్వప్న వైసిప్ తంగడ నరేష్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ పాఠశాల హెచ్ఎం సాంబ శివరెడ్డి బావుపేట్, ఎ ఎల్. మనోహర్‌నాయక్, పాల్గొన్నారు.,




## సహజమరణానికి భీమా పొందండి



దమ్మపేట రూరల్ ,జనవరి 4 ప్రభాతవార్త : పియంజెజెబివై పదకం క్రింద మండలానికి చెందిన సాయిల మాధవి కుటుంభానికి 2 లక్షల రూపాయల చెక్కును ఎపిజివిబి భ్యాంక్ మేనేజర్ రామకృష్ణారెడ్డి బుదవారం అందజేశారు. మందలపల్లి కృష్ణా నగర్ కాలనీకి చెందిన మాధవి అకాలమృతికి భీమా కు సంబందించిన నగదు మొత్తాన్ని అందించారు. మాధవి డ్వాక్రా సభ్యురాలుగా ఉంటూనే స్థానిక గ్రామీణ వికాస్ బ్యాంక్ దమ్మపేట బ్రాంచి నందు ప్రతి సంవత్సరం రూ. 436 లు చెల్లించి ప్రధానమంత్రి జీవిత భీమా పాలసీని పొందినట్లు బ్రాంచి మేనేజర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. సహజమరణం పొందిన వారి కుటుంబ సభ్యులకు తక్షణమే 2 లక్షల రూపాయలను పొందే అవకాశం ఉందని మేనేజర్ తెలిపారు. ఇప్పటికైనా ఎవరైనా పురుషులు, మహిళలు బేధం లేకుండా ఈ పాలసీ (బీమా) పొందవచ్చునన్నారు. సహజమరణం పొందినప్పుడు ఇట్టి పాలసీలు చేసి ఉన్నట్లైతే తక్షణం బ్యాంకు వారి దృష్టికి సంబందిత వివరాలను అందజేయాలని కోరారు. దాని వలన బాదితుని కుటుంబాలకు అందాల్సిన పాలసీమొత్తాన్ని సకాలంలో బ్యాంక్ ద్వారా పొందే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి ఏపియంఒ నాగేశ్వరరావు, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణా, అకౌంటెంట్ వరుణ్ అంబేద్కర్, క్యాషియర్స్ పి.వెంకటేష్,సాయిదత్, అటెండర్ ప్రసాద్, స్థానిక గ్రామస్థులు, డ్వాక్రా మహిళలు తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు



అన్నపురెడ్డిపల్లి, జనవరి 04, ప్రభాతవార్త శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని కొత్తగూడెం డి.యస్.పి వెంకటేశ్వరబాబు అన్నారు. బుధవారంమండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. మండలంలోని పరిస్థితులను యస్.ఐవిజయను అడిగి తెలుసుకుని, బాదితుల పిర్యాదు మేరకు వెంటనే కేసులు నమోదు చేయాలని, రాత్రి సమయాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అసాంఘీక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, ప్రజలు పోలీసులకు సహకరించాలనికోరారు. ఈయన వెంట జూలూరుపాడు సిఐ వసంత్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

## బాలిక అదృశ్యం- కేసు నమోదు

అశ్వారావుపేట రూరల్, జనవరి 4 ప్రభాతవార్త: బాలిక అదృశ్యమైన సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదు కాబడింది. మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామానికి చెందిన 16 సంవత్సరాల బాలిక 10వ తరగతి పరీక్షల సర్టిఫికెట్‌లకోసం 3వ తేదీన అశ్వారావుపేట పాఠశాలకు వెళ్ళింది. తిరిగి సాయంత్రం ఇంటికి రాక పోవడంతో పలుచోట్ల వెతికిన బాలిక తల్లిదండ్రులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్‌లు కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నారు.

# మామిడి రైతులకు భారీ నష్టం

**-పూత మాడిపోవడంతో పాటు పిందె రాలడం**

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 4*

ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో మామిడి రైతులకు పూత పిందె రాలిపోవడంతో కాపు నిలవకపోవడంతో బారీ నష్టాలు ఎదుర్కోనే ప్రమాదం ఉంది. గత ఏడాది నుండి మామిడి రైతుపై ఏదో ఒక రూపంలో తెగుళ్ల బారిన పడటం,దిగుబడి ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు నష్టాలపాలు అవుతున్నారు మండలం లోని మాదారం, సీతారాంపురం, కమలాపురం,ఎర్రబోడు,మాణిక్యారం గ్రామాలలో సుమారు 2వేల ఎకరాలకు పైగా మామిడి తోటలు ఉన్నాయి. గత నెలలో మామిడి చెట్లకు ఏపుగా పూత రావడంతో రైతులు సంతోషం



వ్యక్తం చేస్తున్న క్రమంలో మిర్చితోటలకు సోకిన నల్లిలాంటి తెగుళ్లే మామిడి తోటలకు ఆశించి పూత మాడిపోవడంతోపాటు చెట్లపై కాయలు ఉండటం లేదు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో పూత రాగా జనవరి మార్చి వరకు పిందెలు వస్తూ ఉంటాయి ఈ సంవత్సరం 80శాతం వరకు పూత వచ్చినా కనీసం పదిశాతం వరకు కూడా పిందెలు ఏర్పడలేదు. కురిసిన భారీ వర్షాలకు మామిడికి తెగుళ్ల ఆశించి ఇలాంటి పరిస్తితి వచ్చినట్లు రైతులు చెప్తున్నారు ఇతర ప్రాంతాల నుండి పలువురు వ్యాపారులు మామిడి తోటలను కౌలుకు తీసుకుని వ్యాపారాలు చేస్తుంటారు కొంతమంది రైతులకు ముందుగానే అడ్వాన్స్‌లు చెల్లించి తోటలుకాపు కాస్తారు ముందస్తుగా కౌలుగా తీసుకున్న వ్యాపారుల పరిస్తితి దయనీయంగా మారింది. ఇకపోతే ఉద్యానవన శాఖ అధికారులు ఈ ప్రాంతాల్లో సందర్శించిన దాఖలాలు లేవు, కొంతమంది రైతులు ఏ సమాచారం తెలుసుకోవాలన్నా వ్యవసాయ శాఖ అదికారుల వద్దకు వెళ్తుంటారు.




## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 4*



ఆబా ్కరి అధికారుల విధులకు ఆటంకపరిచిన సింగరేణి మండలం మేకలతండాకు చెందిన గుగులోతు రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్ఐ పి రామారావు తెలిపారు. కారేపల్లిలో బుదవారం ఆయన మాట్లాడుతూ కారేపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మేకలతండాలోని బానోతు రవీందర్ ఇంటిపై దాడి చేసి గుడుంబాను స్వాదీనం చేసుకున్నారు. కాగా ఆ ఇంటి పక్కనే గల బానోతు రవీందర్ అబా ్కరీ అధికారులను దుర్బాషలాడి విధులను ఆటంక పరిచారని పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ అధికారులు విధి నిర్వహణలో ఉండగా ఎవరైనా దుర్భాషలాడినా, బెదిరించినా దాడికి పాల్పడినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయన్నారు. ఆయా కేసులలో నిందితులకు రెండేళ్లకు పైగా శిక్షలు ఉంటాయని చెప్పారు.

# ఎన్‌టిఆర్ కళాపరిషత్ సాంస్కృతిక కార్యక్రమాలు

*వైరా, జనవరి04,ప్రభాతవార్త:*

ఎన్‌టిఆర్ కళాపరిషత్ వైరా వారి ఆధ్వర్యంలో ఈ నెల18న స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్థంతి సందర్భంగా వైరా రింగు రోడ్డు సమీపంలోని ఇండోర్ స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించాచరు. ఎన్‌టిఆర్ వర్ధంతి పురస్కరించుకొని పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు కళాపరిషత్ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు



కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, పోదిలి హరినాథ్, షేక్ పాషా, ఏదునూరి శ్రీను, సూర్యదేవర శ్రీమంతు, కర్నాటి హనుమంత రావు, సూర్యదేవర శ్రీధర్, ఏనుగు హనుమంతరావు, గింజుపల్లి జనార్ధన్, చెరుకూరి కిరన్,యనమద్ది శ్రీనివాసరావు, సంక్రాంతి శ్రీనివాసరావు, అంజి, వడ్డెబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే సత్ఫలితాలు : ఎంపిడివో



*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 4*

విద్యార్దులు బాల్యదశ నుండే విద్యపట్ల శ్రద్ద వహిస్తూ కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు ఉంటాయని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు రావోజితండా పంచాయతీలోగల ప్రాదమిక పాఠశాలను బుదవారం సందర్శించారు పాఠశాలలో విద్యార్దులకు బోధిస్తున్న బోధనా పద్దతులను మధ్యాహ్నం భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సలభమైన రీతిలో విద్యార్దులకు అర్దమయ్యేలా నేడు పాఠా ్యంశాల బోధనలో మార్పు లు వచ్చాయన్నారు. ప్రదానంగా ఫీల్ ్డలో విద్యార్దులకు జరుగుతున్న అంశా లను చూపిస్తూ వాటికనుగుణంగా బోధన జరిగితే వారికి అర్దమౌతుందన్నారు. గణితం, సైన్సు పాఠాలలో ప్రదానంగా ప్రాక్టికల్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు అనంతరం నర్స రీని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఉపాధా ్యయ సిబ్బందిపాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో ఆధార్ కేంద్రం



*వైరా, జనవరి04,ప్రభాతవార్త:*

వైరా బస్టాండ్ సమీపంలో ఉన్న సాయి గణేస్ షాపు వద్ద రఘువీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ ఆధార్ కేంద్రాన్ని ఏజిఎంలు గోవిందు, కె.రాంకుమార్, సేల్స్ మేనేజర్‌లు జి.ప్రసాదరావు, టి.ప్రసాదరావు ప్రారంభించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## శివాలయానికి విరాళం



*వైరా, జనవరి04,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ఫాస్ట్ గవర్నర్ మోతుకూరి మురళీధర్‌రావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిట్టపల్లి శివాలయం నూతన నిర్మాణానికి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతులు రూ.10116లు విరాళంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, విజయలక్ష్మి, చింతోజు రాకేష్, మౌనిక, సీనియర్ క్లబ్ సభ్యులు డాక్టర్ కోటయ్య, పెనుగొండ ఉపేంద్రరావుఉ, మిట్టపల్లి నర్సింహారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు, హనుమాయమ్మ, మరికంటి గోపాలకృష్ణ, దొడ్డా జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



*గార్ల, జనవరి4 ప్రభాతవార్త:*

ఈనెల6 నుండి9 వరకు కేరళలో జరిగే ఐద్వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వ మండల అద్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతి,లు కోరారు. బుధవారం ఐద్వమండల కమిటి ఆద్వర్యంలో స్థానిక మంగపతిరావు భవన్ ఆవరణంలో వారు ఐద్వనాయకులతో కలిసి మహాసభలను విజయవంతం చేయాలని కోరుతు బెలూన్‌లను ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు దేశం, రాష్ట్రంలో మహిళల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నా వాటిని పటిష్టంగా అమలు చేయకపోవడంతో మహిళల, చిన్నారులపై అనేక అత్యాచారాలు, దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఈమహాసభలలో మూడు సంవత్స రాల కాలంలో మహిళల హక్కుల పరిరక్షణకు చేయవల్సి న ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నారని తెలిపారు. అధికసంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తాళ్ళపల్లిరమా, చింతమౌనిక, కందులశోభ, సుజాత, తాళ్ళూరి కల్పన, పద్మ, లక్ష్మీ, ఉమా, అలివేలు, తదితరులున్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచాలి

*నెల్లికుదురు, జనవరి 4, ప్రభాతవార్త*

విద్యార్థుల్లో పాఠ్యాంశాలకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేసే విదంగా పిల్లలను ఉత్తేజ పరిచి పిల్లలు ప్రతిస్పందించేలా కృషిచేయాలని స్థానిక ఎంఈఓ గుగులోతు రామునాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాలను సందర్శించి, ఉపాద్యాయులు విద్యార్థులకు భోదిస్తున్న విధానంతో విద్యార్థులకు ఎంతవరకు ప్రతిస్పందిస్తున్నారనే విషయాలను పరిశీలించారు.

## పేద విద్యార్ధులకు నూతన వస్త్రాలు బహూకరణ



*వైరా, జనవరి04,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాలడుగు, గొల్లెనపాడు గ్రామాల్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జిఎస్ఎస్ డే కేర్ సెంటర్‌ల నందు 160 మంది నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు నూతన వస్త్రాలు, బొమ్మలు, సబ్బులు, పేస్ట్‌లు, పౌడర్స్,స్నాక్స్, గిఫ్ట్ పాకెట్స్ బుధవారం ఆ గ్రామాల పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థిని, విద్యార్థుల చదువు మీద దృష్టి సారించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత స్థాయికి ఎదిగి ఇంత మంచి సహాయం చేస్తున్న ధాతలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌కేర్ సెంటర్ ఇంచార్జి మోదుగు వినోద్ కుమార్, సంస్థ ప్రతినిధులు, మురళి, కృష్ణారెడ్డి, సైదులు, సతీష్, ,డే కేర్ సెంటర్‌ల సిబ్బంది, పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులు నల్లబ్యాడ్జిలతో నిరసన

కల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత హైస్కూళ్ళలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించే కార్మికులు బుధవారం నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 15వ తేదీ వరకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వడ్డించే కార్మికులు నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం తెలపాలని పిలుపు మేరకు మండలంలో 66 పాఠశాలల్లో, 150 ఏజెన్సీ కార్మికులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు



మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని, కోడిగుడ్లు, గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. విద్యార్థుల మెనూ బిల్లులు సామాజికపరంగా కాకుండా ఒకేసారి వేయాలని, కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 10 శాతం పెంచే మెనూ ఛార్జి 60 శాతం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాగా సత్యవతి, విజయలక్ష్మి, జ్యోతి, మాలతి, అప్సర్‌బి, నాగూర్‌బి, రమాదేవి, రమ్య, వెంకట్రావమ్మ, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, ఏఐటియూసి నాయకులు వెంకట్ నారాయణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన వైద్యులు

కల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త





కల్లూరు ప్రాథమికోన్నత వైద్యశాలలో నూతన వైద్యులు వి. నవ్యకాంత్, చెన్నూరు ప్రాథమిక వైద్యశాలో ఇస్రాత్ తబస్సుమ్‌లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆసుపత్రి పని సమయాలలో అందుబాటులో ఉండి వైద్యం చేసేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ప్రజలందరూ తమ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

## గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వండి : ఎమ్మెల్యే



సత్తుపల్లి, జనవరి 04, ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, వైఎస్ బంజర్‌లో 75 కుటుంబాలు గల గిరిజనులు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలెక్టర్ కార్యాలయంలో అధనపు కలెక్టర్ మధుసుధన్‌ను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గిరిజనులు ఇట్టి భూములను సాగు చేసుకుంటున్నారని ఈ భూములకు వారికి హక్కు పత్రాలను ఇప్పించాలని కోరారు. వారం రోజులలోగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సండ్ర కోరగా, కలెక్టర్,జేసీ మధుసుధన్ స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెంట సర్పంచ్ చిలక ముసలయ్య, దొడ్డ చక్రధర్, చిలకా నరేష్, పూజల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోండి



తల్లాడ, జనవరి 4, ప్రభాతవార్త

వ్యాధి నిరోధ క టీకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తల్లాడ పిహెచ్‌సి డాక్టర్ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్యలు బుధవారం మండలంలోని బిల్లుపాడులో ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ ప్రోగ్రామ్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పిల్లలకు ఈ టీకాల ద్వారా అనేక రకాలైన వ్యాధులను దూరం చేస్తాయన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సింది కోరారు. ప్రసవాలకు తల్లాడ పిహెచ్‌సి అనుకూలంగా ఉంటుందని, గర్భిణీలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యశాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.,

## కేసీఆర్ కలిసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, జనవరి 04, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ముక్కోటి ఏకాదశి సంద ర్భంగా తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని స్వామి వారి ప్రసాదం అందజేశారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలు మరియు సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే సండ్ర కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థునుల ఆచూకీ లభ్యం

### విద్యార్థునులను ఖమ్మం సీడబ్ల్యూసీకి అప్పగింత



సత్తుపల్లి, జనవరి 04, ప్రభాతవార్త:

సత్తుపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహం నుంచి మంగళవారం అదృశ్యమైన ఇద్దరు విద్యార్థునుల విజయవాడలో ఉన్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. వసతి గృహంలో 9, 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు మైనర్‌లు కావడంతో విజయవాడలోని చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కంట్రోల్ టీమ్‌కు (సీడీబ్ల్యూసీ) ఏఎస్‌ఐ, హెచ్ డబ్ల్యూవో, కానిస్టేబుల్స్ ఈబాలికలను అదుపులోకి తీసుకొని సత్తుపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. మైనర్ విద్యార్థులు కావడం వల్ల వీరిని విజయవాడకు చెందిన సీడబ్ల్యూసీ టీమ్ ఖమ్మంలోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఖమ్మం వారికి బుధవారం రాత్రి అప్పగించడం జరిగింది. వీరిని డీడీటిడబ్ల్యూ ఖమ్మం, ఏటీడీవో ఖమ్మం, సత్తుపల్లి హెచ్‌డబ్ల్యూవో సత్తుపల్లికి విద్యార్థులను అప్పగించగా, విద్యార్థులను పెనుబల్లిలోని కేజీబీవీకి విద్యార్థులను పంపించడం జరిగిందని అధికారులు ప్రభాతవార్తకు తెలిపారు. విద్యార్థుల అదృశ్యంపై కేసు నమోదు కావడంతో వీరి ఆచూకికోసం ఏఎస్‌ఐ జయబాబు, హెచ్ డబ్ల్యూవో సత్తుపల్లి మాధవితో కలిసి విద్యార్థులను తీసుకురావడం జరిగింది.


## జిల్లాలో బిజెపిని గెలిపించండి

తల్లాడ , జనవరి 4, ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని స్థానాల్లో బిజెపిని గెలిపించాలని సత్తుపల్లి నియోజకవర్గపార్టీ నాయకుడు నంబూరి రామలింగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని అన్నారుగూడెంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జిల్లాలో భారీ రాజకీయ సమీకరణలు మారుతాయని, దాంతో జిల్లాలో అన్ని స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని, ఎవరూ ఊహావించని విధంగా ఫలితాలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆపద వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు



పెనుబల్లి, జనవరి 4, ప్రభాతవార్త

మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో గల శ్రీరామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నవి. ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీనల్లాన్ చక్రవర్తుల సీతారామానుజాచార్యులు వారు 19వ పాశురాన్ని వివరించారు. ఈ పాశురంగలో గోదాదేవి అమ్మవారిని, అదే విధంగా శ్రీకృష్ణ భగవానుడిని మేలుకొలిపే విధానాన్ని వివరిస్తూ గోపికలందరినీ వేకువజామునే నిద్రలేపి అందరూ కలిసి అయ్యవారిని, అమ్మవారిని నిద్రలేపాలని, ఎంతో ఉత్సాహతో, భక్తితో వెళ్ళడం జరిగిందని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు నెల్లూరు వెంకటేశ్వరరావు, కాపు హరిబాబు, నెల్లూరు లక్ష్మణరావు, గౌర మహేష్‌బాబు, భీమిరెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి, దొంతినేని ప్రసాద్, నెల్లూరు శాంతకుమారి, నెల్లూరి రత్నకుమారి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఖమ్మం నేత్రనిధికి నేత్రదానం

పెనుబల్లి, జనవరి 4, ప్రభాతవార్త



అభయా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సంభోజు జనార్ధనాచారిశ్రీమతి సంభోజు జయలక్ష్మి వారి స్వగ్రామమైన మండాలపాడు గ్రామంలో బుధవారం మృతిచెందారు. ఈ సందర్భంగా వారి నేత్రాలను అభయా లయన్స్ క్లబ్ ప్రోత్సాహంతో కుటుంబ సభ్యులైన సంభోజు జనార్ధనాచారి, సంభోజు మధు అంగీకారంతో రెండు కార్నియాలను ఖమ్మం నేత్ర నిధికి నేత్రదానం చేశారు.

## ఉచిత పశువైద్యశిబిరం



కల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త

మండల పరిధిలోని యర్రబోయినపలల్లి గ్రామపంచాయితీ నందు పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. పశువైద్య శిబిరంలో వైరా పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కె. కిషోర్ పాల్గొని రైతులకు పశువుల వలన కలిగే ఆదాయ వనరులను ఎలా పెంచుకోవాలో, పశువులు అనారోగ్యంగా ఉన్నప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, పాల్ప ఉత్పత్తిని పెంచుకోవడం కోసం ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో తెలిపారు. పశువైద్యాధికారి కె. మమత పర్యవేక్షణలో గోపాలమిత్రల సహకారంతో 15 పశువులకు కృత్రిమ గర్భధారణ, 56 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స, 45 దూడలకు నట్టల నివారణ మందులు, 15 పశువులకు సాధారణ చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ టి. వెంకటేశ్వర్లు, గోపాలమిత్రులు, పశువైద్య సిబ్బంది శ్రీనివాసరావు, ఆఫీస్ సబార్డినేట్ శ్రీను, గోపాలమిత్రులు నల్లగట్ల కోటేశ్వరరావు, డి. విజయ్‌కుమార్, ఖమ్మంపాటి అప్పారావు, ఆర్. రమేష్, ఏ. శివకృష్ణ, కృష్ణ ప్రసాద్, బి. వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కాల్వ నీళ్ళను అడ్డుకున్న వారిని కఠినంగా శిక్షించాలి



**తిరుమలాయపాలెం,డిసెంబర్ 4, (ప్రభాతవార్త) :** భక్త రామదాసు కాల్వ నీళ్ళను అడ్డుకున్న వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భూషబోయిన వీరన్న బుధవారం పేర్కొన్నారు. యాసంగి సాగులో భాగంగా పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి చెరువులకు నీళ్ళు అందించేందుకు నీటి పారుదల శాఖాధికారులకు ఆదేశాలు ఇవ్వగా అధికారులు భక్త రామదాసు నీటిని విడుదల చేశారు. కానీ కొందరు వ్యక్తులు ఇస్లావత్‌తండా వద్ద కాల్వ నీల్లను జల్లెపల్లి వైపు వెళ్ళే 10 గ్రామ పంచాయితీలకు సంబంధించిన చెరువులకు నీళ్ళు వచ్చే కాల్వకు రాళ్ళు అడ్డం పెట్టినారు. అట్టి రాళ్ళను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఉప సర్పంచ్ భూషబోయిన వీరన్న ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ది సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు కొందరు కుట్ర పడుతున్నారన్నారు. కాల్వ నీళ్ళను అడ్డుకున్న వారిపై చర్య తీసుకోవాలని కోరారు. రాళ్ళను తొలగించిన వారిలో రైతులు రాచకొండ నగేష్, మాచర్ల సత్యం, గుర్రాల రాములు, కుమ్మరికుంట్ల వీరయ్య, గిరిపోయిన2ఉపేందర్, సంకరబోయిన ఎల్లయ్య, నీలాల వెంకన్న, దడిదల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిన జాతీయ కార్మికసంఘాలు

**ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):** సింగరేణిలో చెమటోడ్చి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 11వ వేజ్‌బోర్డులో కనీస వేతనం అమలు చేయించడంలో జాతీయ కార్మిక సంఘాలు విఫలం చెందాయని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు యాకూబ్‌షావలి అన్నారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొల్‌కత్తాలో జరిగిన సమావేశాల్లో డిల్లీలో, కోల్‌కత్తాలో, హైదరాబాద్‌లో జరిగిన జేబీసీసీఐ చర్చల సందర్భంగా బొగ్గ గనుల శాఖ మంత్రికి కోల్ ఇండియా ఛైర్మన్‌కు, సింగరేణి జీఎం, పర్సనల్‌కు కార్మికులకు కనీస వేతనాలపై వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఐనప్పటికీ కాంట్రాక్టు కార్మికుల పక్షాన ఏ ఒక్క జాతీయ కార్మిక సంఘం నాయకులు పెదవి మెదకపోవడం శోచనీయమన్నారు. సెప్టెంబర్‌లో జరిగిన 19రోజుల సమ్మె కాలంలో కార్మికుల సమస్యలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన జాతీయ కార్మిక సంఘాల నాయకులు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు రాష్ట్రంలో సైతం కేసీఆర్ ప్రకటించిన పీఆర్సీ సైతం కార్మికులకు అమలు కావడంలేదన్నారు.



అటు జేబీసీసీఐలో, ఇటు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు కనీస వేతనాను ఇప్పించలేకపోతున్న జాతీయ కార్మిక సంఘాలు కార్మికులకు క్షమాపణ చెప్పాలన్నారు.

# సత్తుపల్లిలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఓపెన్ బ్యాట్మెంటెన్ పోటీలు

## 12,13 తేదీలలో క్రీడల నిర్వహణ - ముత్తారెడ్డి

**సత్తుపల్లి, జనవరి 04 (ప్రభాతవార్త):** ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప ట్టణ సమీపంలోని గౌరిగూడెం గ్రామంలో గల ఎంఆర్ హబ్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 12,13 వ తేదీలలో రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయి ఓపెన్ బ్యాట్మెంటెన్ టోర్నమెంట్ క్రీడలు నిర్వహిచ తలపెట్టినట్లు ఎంఆర్ హబ్ నిర్వాహకులు మరియు గౌరి గూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి బుధవారం పత్రికలకు విడుదల చేశారు. రెండు రాష్ట్రాల స్థాయిలో ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినం ముందుగా నిర్వహించే ఇండోర్ బ్యాట్మెంటెన్ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు భారీ గనదు బహుమతులు అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు హబ్ నిర్వాహకులు ముత్తారెడ్డి తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేవారు ఎంట్రీ ఫీజులు ఈనెల 9వ తేదీలోగా ఈ దిగువ



తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ పే , గూగుల్ పే కానీ చేసి పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు.

అండర్ 15,19 బాయ్స్ సింగిల్ రూ. 500, బాయ్స్ డబుల్ 750, మెన్స్ డబుల్ రూ. 1000 చొప్పున చెల్లించాలని తెలిపారు. ఫోన్ పే నెంబర్ 8374966688 కు ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని హబ్ నిర్వాహకులు కోరారు. 15,19 సంవత్సరాలవారు ఆధార్ కార్డు తమ వెంట తీసుకొప్పుకోవాలని, అలాగే క్రీడలకు వచ్చినటువంటి క్రీడా కారులు భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

క్రీడలలో గెలుపొందిన విజేతలకు ఈ దిగువ తలిపిన విధంగా నగదు బహుమతులను అందజేయడానికి కమిటీ ఏర్పాట్లు చేసింది. అండర్ 15, 19 బాయ్స్ సింగిల్స్‌లో మొదటి బహుమతి రూ. 111,111 లు, రెండవ బహుమతి రూ. 5,555 లు. మూడవ బహుమతి రూ. 2,222 లు. అండర్ 15, 19 బాయ్స్ డబుల్ మొదటి బహుమతి రూ. 22,222లు, రెండవ బహుమతి రూ. 111,111 లు. మూడవ బహుమతి రూ. 5,555లు. మెన్స్ డబుల్స్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 55,555 లు. రెండవ బహుమతి రూ. 25,555 లు. చొప్పున విజేతలైన క్రీడా కారులక భారీ నగదును ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లు ఎంఆర్ హబ్ నిర్వాహకులు మరియు సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి తెలిపారు. క్రీడల నిర్వహణ ఎంఆర్ హబ్ కమిటీ విధించిన షరతు ప్రకారం నిర్వహించబడునని వారు తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ నిరంతరం: చైర్మన్

**ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):** పట్టణాల పరిశుభ్రతే లక్ష్యంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని పట్టణాన్ని చెత్తరహిత, ప్లాస్టిక్ రహితంగా మార్చడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 44వ రోజు స్పెషల్ డ్రైవ్‌లో బాగంగా పట్టణంలోని 6వ వార్డులో పారిశుద్యపనులను కమిషనర్ అంకుశ్‌షావలితో కలిసి స్వయంగా పర్యవేక్షించారు. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు పట్టణ వార్డులు సైతం పారిశుధ్య లోపం లేకుండా చూడటమే తమ లక్ష్యమని అందుకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# మృతుల కుటుంబాలను పరామర్శ

**ఎల్లంతుర్తి (ప్రభాతవార్త జనవరి 4):** మండలంలని దామెర చింతలపల్లి గ్రామానికి చెందిన సతారి ఆరోగ్యం చింతలపల్లి లో పిన్ కేర్ ఫైనాన్స్ తెలంగాణ స్టేట్ జనరల్ మేనేజర్ చిరంజీవి అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. అలీగే టిఆర్ఎస్ నాయకుడు రామంచ స్వామి తండ్రి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు వారి కుటుంబాలను, హన్మకొండ జడ్పీచైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్, ఎంపిపి మేకల స్వప్న, హాజరై తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గొడిశాల సమ్మయ్య గౌడ్, ౕ అనిత రాజు ఉన్నారు.

# పాలేరు



## ఉపాధ్యాయ సంఘాల క్యాలండర్‌లు ఆవిష్కరణ



**నేలకొండపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త):** పిఆర్‌టియుటిఎస్, టిఎస్‌యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల క్యాలండర్‌లను వేర్వేరుగా బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు ఎంపిపి వజ్జ రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ ఆవిష్కరించారు. మండలంలో ఉపాధ్యాయసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కే.జమలారెడ్డి, తహసీల్దార్ దార ప్రసాదు, ఎంఇవో బి.రాములు, పిఆర్‌టియుటిఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు టి.రత్నకుమార్, టి.రమేష్, టిఎస్‌యుటిఎఫ్ నేలకొండపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏ.విజయకుమార్, అయినాల గోవిందరావు, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**నేలకొండపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త):** ఇటీవల మండల వైఎస్సార్‌టిపి మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎస్‌కే.హరీఫ్ నాయనమ్మ ఎస్‌కే.హుస్సేనీ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలుసుకున్న వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు వారి వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్‌రెడ్డి బుధవారం ఎస్‌కే.హరీఫ్ కుటుంబ సభ్యులకు రూ.25వేలు నగదును ఆర్థిక సహాయంగా అందచేసారు. ఈ కార్యక్రమంలో నమండల వైఎస్సార్‌టిపి అధ్యక్షుడు గుగులోత్ రూప్లానాయక్, పార్టీ పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, నాయకులు బోయిన ఉపేందర్, సూరేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులలో సృజనాత్మకత పెరుగుతుంది




**నేలకొండపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త):** భోదనా పరికరాల మేళా వలన ఉపాధ్యాయులలో సృజనాత్మకత పెరుగుతుందని జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ వెల్లడించారు. బుధవారం కోనాయిగూడెం వద్ద గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు భోదనాభ్యస ఉపకరణ మేళా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ మాట్లాడుతూ భోదనా పరికరాల మేళాను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, విద్యాశాఖ సిఎంవో రాజశేఖర్, ఎంఇవో బి.రాములు, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-మున్నూరు కాపు భవన నిర్మాణానికి రూ.1 కోటి నిధులు**

**-మణుగూరులో మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రభుత్వ విప్ రేగా**




మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 4: అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం రాత్రి మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నింటా మున్నూరు కాపులకు పెద్ద పీట వేస్తుందన్నారు. గతంలో మున్నూరు కాపులు బలంగా ఉన్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ గుర్తించలేదని మొట్ట మొదట సీఎం కేసీఆర్ గుర్తించారన్నారు. కాపులు ఐక్యంగా కలిసి కట్టుగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అన్ని వేళలా బీఆర్ఎస్ పార్టీ మున్నూరు కాపుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందన్నారు. మణుగూరు మండలం మున్నూరు కాపు సంక్షేమ భవనానికి రూ.1 కోటి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పినపాక నియోజకవర్గం మున్నూరు కాపుల సంఘం కో ఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు, మణుగూరు మండల అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్, కార్యదర్శి గాండ్ల సురేష్, మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎడవల్లి వెంకటయ్య, పసునూరి ఉప్పలయ్య, బత్తుల శ్రీను, గువ్వ రాంబాబు, బడే రామ్మోహన్, పోట్ల ముత్తయ్య, కాసర బాద రమేష్, పెండ్యాల నాగేశ్వరరావు, మామిడిపల్లి శ్రీనివాస్, ప్రసాద్, బత్తిని రాంచందర్, ఏనుగుల శ్రీను, సాయిబాబా, మదాసు అరవిందకుమార్, కొండయ్య, కర్ల వెంకన్న, గాజుల నరేష్, ఆర్.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గాజుల రమ్య, వార్డు సభ్యులు అడబాల సత్యవతి, పాకాల రమాదేవి, లక్ష్మీ, పుప్పాల సరిత, సాయి చరణ్, కొట్రగడ్డ సురేందర్‌పటేల్, నాగేశ్వరరావు, పూజారి చందు, గండ్ల మల్లయ్య, జక్కం రంజిత్, ప్రవీనన, పొట్ల శేఖర్, నర్రా రంజిత్, బొడ్డు ఏసుబాబు, తోట వెంకటేశ్వర్లు, పోలిశెట్టి సత్తిబాబు, కట్టా శ్రీనివాస్, గాండ్ల అశోక్, బుర్గంపాడు నాయకులు వారాల వేణు, అశ్వాపురం నాయకులు ఆశా శ్రీను, ఉన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య నిత్యకళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## కలెక్టర్, ఎస్పీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విప్

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌లకు ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు మర్యాద పూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి వారి కార్యాలయాల్లో కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. శాలువాలతో వారినిఘనంగా సత్కరించారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్లు

కొత్తగూడెం టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను జిల్లా నాయకులు, కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువ కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు , కౌన్సిలర్లు బీమా శ్రీధర్, సత్యభామ, సహేరాబేగం, శ్రీవల్లి, మోరె రూప, కూరపాటి విజయలక్ష్మీ, జయంతి నళిని మసూద్, నరసింహ, సుందర్‌రాజ్, రమణ, మోరె రమేష్‌లు పాల్గొన్నారు.



## క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటును పూర్తి చేయాలి

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త:



ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేర తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు, కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 1280 క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 433 మాత్రమే గ్రౌండ్ అయ్యాయని, వాటిలో 391 ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని అన్నారు. మిగిలిన హ్యాబిటేషన్లలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం చాలా ప్రధానమైందని అన్నారు. ఏర్పాటు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. 110 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 104 గ్రౌండ్ కాగా 101 పూర్తి చేశామని, మిగిలిన వాటిని వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా కంటివెలుగు కార్యక్రమంపై కూడా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో రమాకాంత్, డీఈవో సోమశేఖరశర్మ, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డీఆర్వో అశోక్ చక్రవర్తి, కొత్తగూడెం, భద్రాచలంఆర్డీవోలు స్వర్ణలత, రత్నకళ్యాణి,లు పాల్గొన్నారు.

## మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసిన అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 4, ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్రప్రతినిధి బృందం బుధవారం కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యాపారులు సిండికేట్ అవతారం ఎత్తి పత్తి ధను కృత్రిమంగా తగ్గించిన వారిపై చర్య తీసుకోవాలని సీసీఐ సమస్త ద్వారా కొనుగోలు చేయించాలని పత్తికి క్వింటాకు రూ. 5వేలు బోనస్ ఇవ్వాలని మంత్రిని కోరారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ప్రతినిధి బృందంలో రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్‌న, రాష్ట్ర బాధ్యులు కె రంగయ్య, బాబన్న తదితరులున్నారు. ఈ సందరబంగా రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో గత సంవత్సరం పత్తి క్వింటాలకు రూ. 14వేలు నుంచి రూ. 15వేలు ధర పలికింది. ఈ ధర వారం 10రోజులు కన్నా మించి లేకుండా వ్యాపార వర్గాలు సిండకేట్ అవతారం ఎత్తి కృత్రిమంగా తగ్గించారు. అదే విధంగా ఈ సంవత్సరం మొదట రూ. 8వేలు నుంచి రూ. 9వేలు ఉన్న ధరను కృత్రిమంగా రూ. 6వేలు నుంచి రూ. 7వేలు తగ్గించేసి రైతను నిండా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకురాగా వ్యాపార వర్గాల కృత్రిమంగా ధర తగ్గించే అంశం మా దృష్టికి వచ్చిందని మేము త్వరలోనే చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పీ అన్ని పంటకు నిర్ణయించే విధానం ఆశాస్త్రీంగా ఉందని, వ్యాపార వర్గాలకు లాభం చేకూర్చే విధంగా ఉంటుందని దీనికి ఉదాహరణకు తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం పత్తి ఉత్పత్తి ఖర్చు రూ. న9వేలు అంచనా వేసి కేంద్రంకు పంపగా ప్రభుత్వం పత్తికి రూ. 6,380లు ఎంఎస్పీ ప్రకటించడంలో వీరి రైతు వ్యతిరేక విధానానికి అద్దం పడుతుందన్నారు. అంతే కాకుండా వ్యవసాయ మార్కెట్‌లో విధివిదానాలను పరిగణంలో తసుకోకుండా రైతుకు దడవాయి, చట్టంలో పేర్కొన్న విధంగా కొనుగోలు చేసిన వ్యాపారి రైతుకు నగదు చెల్లించాలంటే రూ. 2ల వడ్డీ తీసుకొని చెల్లిస్తున్న ఘటన మంత్రి దృష్టికి తీసుకురావడంతో మంత్రి స్పందించారు. ఇది వాస్తవమేనని చర్య తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు కెప్పెల రంగారెడ్డి మాట్లాడుతూ.... ఎంఎస్‌పి ధర ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించే పద్ధతులు ఆశాస్త్రీయంగాను, కార్పొరేట్ వ్యాపార వర్గాలకు అనుకూలంగాను ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా రైతు పండించే పంటల ఉత్పత్తి ఖర్చులను స్వామినాథం కమిషన్ సిఫారుసులను పరిగణలో తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించే అన్ని పంటలకు ఎంఎస్‌పి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నీ పద్దతులు మార్చుకోకపోతే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మా సంఘం పెద్ద ఎత్తున ఆందోళన పిలుపునిస్తుందని హెచ్చరించారు.